DD9 వార్త
తెలుగు దినపత్రిక
www.dd9vaartha.com
సంపుటి : 01 సంచిక : 90 ఆదివారం, నవంబర్ 16, 2025, పేజీలు - 10 వెల : 3/-

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్ చేసిన దుండగులు

**హైదరాబాద్ :** సైబర్ నేరగాళ్లు తెలంగాణ హైకోర్టుకు సంబంధించిన వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసినట్లు తెలుస్తోంది. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తున్న క్రమంలో ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ ఓపెన్ అయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులను ఆశ్రయించారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులు అనే బెట్టింగ్ సైట్ ఓపెన్ అవుతోంది అంటూ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 11వ తేదీన ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. 11వ తేదీనే హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెబ్‌సైట్ హ్యాక్ చేసిన వారిని కనుక్కొనే పనిలో పడ్డారు. వెబ్‌సైట్‌లోని సమస్యను క్లియర్ చేశారు. తెలంగాణ హైకోర్టుకు చెందిన ఈ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రతీ కేసుకు సంబంధించిన వివరాలు అందుబాటులో ఉంటాయి.

## లొంగిపోవడానికి సిద్ధమైన మావోయిస్టు నేత 30 సంవత్సరాల తర్వాత

**ములుగు జిల్లా :** మావోయిస్టు పార్టీలకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. గత కొంతకాలం నుంచి మావోయిస్టు కీలక నేతలందరూ వరుసగా లొంగిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టు నేత కొయ్యాడ సాంబయ్య అలియాస్ గోపన్న అలియాస్ ఆజాద్ లొంగిపోతున్నట్లు గత కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రచారంపై ఆయన కుటుంబసభ్యులు స్పందించారు. సాంబయ్య లొంగిపోతున్నట్లు ధ్రువీకరించారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడానికి చెందిన సాంబయ్య మూడు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్నారు. పలు కారణాల వల్ల ఆయన లొంగిపోవడానికి సిద్ధమయ్యారు. కేంద్ర ప్రభుత్వం మావోయిజాన్ని తుడిచిపెట్టడానికి కంకణం కట్టుకుంది. మార్చి 31, 2026 నాటికి దేశంలో మావోయిజాన్ని లేకుండా చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా దళాలు జల్లెడ పడుతున్నాయి. ఎదురు తిరిగిన మావోయిస్టులను ఏరిపారేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే చాలా మంది మావోయిస్టులు లొంగిపోతున్నారు.

## సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు విన్ గ్రూప్ ఆసక్తి


2లో

## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా
# ప్రసిద్ధి



బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు

అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు

కుల రాజకీయాలను తిరస్కరించింది

సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

**నర్మదా, నవంబర్ 15:** వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సా ముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదా లో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని మిగతా2లో...

## కూరగాయల సాగుకు
# ప్రోత్సాహం

● కొత్తగా 10 వేల ఎకరాల్లో సాగు ● రైతులపై రూ.9,600 నేరుగా సబ్సిడీ ● రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు!

**హైదరాబాద్,నవంబర్15:** రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది.



వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును మిగతా2లో...

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
- సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్


2లో



## నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

అనుకోకుండా జరిగిన ప్రమాదమే ...

జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్ వెల్లడి

ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హోంశాఖ

**శ్రీనగర్, నవంబర్ 15:** జమ్మూ కశ్మీర్ నౌగామ్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన బ్లాస్ట్‌పై కేంద్ర హోం మంత్రిత్వశాఖ స్పందించింది. ఈ పేలుడు ఘటనలో తొమ్మిది ప్రాణాలో కోల్పోయారని.. 27 మంది పోలీసులు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారని పేర్కొ ంది. నౌగామ్ పేలుడుపై మంత్రిత్వ శాఖ మిగతా2లో...

## ఐరాసాలో సంస్కరణలు
# చేయాలి

మరింత పారదర్శకంగా పని చేయాలి

ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్

ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి

15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు..?



**న్యూఢిల్లీ, నవంబర్ 15:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హోదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హోదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతా మండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో మిగతా2లో...



## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

2030 నాటికి రాష్ట్రాన్ని ఆదిశగా తీర్చిదిద్దుతాం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్,నవంబర్15:** గచ్చిబౌలి ఐఎస్బీ లో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి నిర్వహించిన 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మిగతా2లో...

## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం


2లో



## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

- హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు
- మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,నవంబర్15:** ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్విట్ పెట్టిన విషయం తెలిసిందే. మిగతా2లో...

## విజయం తలకెక్కి
# రెచ్చిపోతున్నారు

● బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి

● మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



**హైదరాబాద్,నవంబర్15:** విజ యం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయి జాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. మిగతా2లో...

# బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీళ్లైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియా పాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

# ఐరాసాలో సంస్కరణలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండ్టే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.

# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళ్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023-24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024-25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభంకాను న్నాయని వెల్లడించారు.

# బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకొవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకిపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు.

# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

**హైదరాబాద్, నవంబర్ 15:** తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

# నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

(మొదటి పేజీ తరువాయి)

జాయింట్ సెక్రటరీ (జమ్మూ కశ్మీర్ డివిజన్) ప్రశాంత్ లోఖండే మాట్లాడుతూ.. పేలుడు కారణంగా పోలీస్ స్టేషన్ భవనం, చుట్టుపక్కల ఉన్న కొన్ని నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నామన్నారు.ఈ విషయంలో ఎలాంటి ఊహాగానాలను నమ్మకూడదన్నారు. శుక్రవారం రాత్రి 11:20 గంటల ప్రాంతంలో నౌగామ్ పోలీస్ స్టేషన్ లోపల దురదృష్టకర ప్రమాదవశాత్తూ పేలుడు సంభవించిందని ఆయన అన్నారు. టెర్రర్ మాడ్యూల్ దర్యాప్తు సమయంలో పేలుడు పదార్థాలు, రసాయనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌లోని బహిరంగ ప్రదేశంలో సురక్షితంగా నిల్వ చేశారన్నారు. ప్రామాణిక దర్యాప్తు విధానంలో భాగంగా నమూనాలను సేకరిస్తున్న సమయంలో పేలుడు జరిగిందన్నారు. ఫోరెన్సిక్ టెస్ట్ కోసం నమూనా లను సేకరిస్తుండగా ఈ దుర్ఘటన జరిగిందన్నారు.హర్యానా ఫరీదాబాద్ నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు అస్థిరంగా, సున్నితంగా ఉన్నాయని.. ఈ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ లోఖండే పేర్కొన్నారు. నమూనాలు సేకరిస్తున్న సమయంలో అకస్మాత్తుగా పేలుడు సంభవించినట్లుగా చెప్పారు.

# రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

**హైదరాబాద్, నవంబర్ 15:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

# పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, నవంబర్ 15:** తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా 13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

**హైదరాబాద్, నవంబర్ 15:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుము ందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిశారు.

# కూరగాయల సాగుకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు-విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 15(డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలోని 1వ వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ పరిశీలించారు. ఆ వార్డులో గల పెద్ద పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈ నెల 21, 22, 23 తేదీలలో జరుగనుడడంతో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఆలయ పరిసరాల ప్రాంతంలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పట్టణ అభివృద్ధి కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

# "స్వయం పాలన నినాదం" తో సమర శంఖం పూరించిన బిర్సా ముండా

**బజార్ హత్నూర్, నవంబర్ 15(%ణణ%9వార్త):-**

స్వయం పాలన నినాదం తో ఆదివాసీ లలో పోరాట పటిమను ప్రజ్వరిల్లచేసి బ్రిటిష్ ప్రభుత్వం కు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన తొలి ఆదివాసీ నాయకుడు బిర్సాముండా అని ఆదివాసీ చింతల సాంగ్వినాయకులు పేర్కొన్నారు. బిర్సా ముండా వర్ధంతి సందర్భంగా శనివారం రోజు బజార్ హత్నూర్ మండలం లోని చింతల సాంగ్వి లో ఒకకార్యక్రమం ఏర్పాటు చేసి ఆయనకు ఘనంగా నివాళులుఅర్పించిమననంచ



ేసుకొన్నారు. ఈ సందర్భంగా మాజీ పట్వారీ భూమన్న మాట్లాడారు. బ్రిటిష్ వారికి ఎదురు నిలిచిన తొలి బాణంమనఆదివాసీనాయకుడుభగవాన్ బిర్సాముండా అనితెలిపారు. ఈ కార్యక్రమం లోచింతల సాంగ్వీ గ్రామ పంచాయతీ కార్యదర్శి సుదిర్ ,కోడప.భుమన్న,సిడాం సుబాష్,పెందూర్ లక్ష్మన్, యాదవ్,జంగు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఎంఐఎం ఐదు సీట్ల విజయం : బోధన్‌లో ఘన సంబరాలు



**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 15(డీడీ9 వార్త) :** బీహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ ఐదు స్థానాలను గెలుచుకోవడంతో బోధన్‌లో పార్టీ కార్యకర్తలు, అనుచరులు శనివారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. నాయకులు మిఠాయిలు పంచుకుంటూ, నినాదాలు చేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ అధ్యక్షుడు మీర్ ఇలియాస్ అలీ మాట్లాడుతూ.... ఎంఐఎం పార్టీ తమ ప్రభావాన్ని దేశవ్యాప్తంగా విస్తరించుకుంటోందనే సంకేతాలను ఈ విజయం ఇచ్చిందని పేర్కొన్నారు. బీహార్‌లో సాధించిన ఈ ఐదు స్థానాలు ఉత్తర భారత రాష్ట్రాల్లో కూడా పార్టీ తన పట్టు పెంచుకుంటోందని అభిప్రాయపడ్డారు. ఈ ఫలితాలు ఎంఐఎం పార్టీకి ఎంతో ఉత్సాహాన్ని నింపాయని, భవిష్యత్‌లో మరిన్ని రాష్ట్రాల్లో కూడా పార్టీ బలపడే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మామీద్, జాయింట్ సెక్రటరీ అఖిల్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ముంపు బాధితుల పునరావాస కమిటీతోరెవిన్యూ అధికారుల సమావేశం





**బజార్ హత్నూర్, నవంబర్ 15(%ణణ%9వార్త ):-** బజార్ హత్నూర్ మండలం లోని బజార్ హత్నూర్ ప్రాజెక్టు లో దేగామ గ్రామం పూర్తిగా ముంపుకు గురి అయినది. ఈ నేపథ్యంలో విడతల వారిగా ముంపుకు గురి అయిన వారినిరెవిన్యూఅధికారులు,సిబ్బంది, నాయకులు తరచుగా ప్రాజెక్టు కింద ముంపుకు గురి అయిన వారిని గుర్తింపు చేస్తుంది. శనివారం రోజు రెవెన్యూ అధికారులు, ముంపు బాధితుల పునరావాస కమిటీ దేగామ లోని హనుమాన్ మందిరం ఆవరణలోసమావేశంఅయిచర్చించారు.ఇందులో పునరావాస కమిటీ సభ్యులను సంప్రదించి వారి సలహాలు తీసుకొని అందరికీ న్యాయం జరుగునట్లు ప్రభుత్వం చర్యలు తీసుకొని రెవిన్యూ అధికారుల ద్వారా నివేదిక ను తెప్పించుకొని ఆర్థిక సహాయం,ఇళ్ల కు బదులుగా ఇళ్ళు,ఇంటిస్థలాలనుకేటాయిస్తుందని తెలిపారు.ఈ చివరి విడతలో 300లకుపైచిలుకు ముంపుబాధితులనుగుర్తించినట్లురెవిన్యూశాఖవారుకమిటీముందరబాధితులకులుబంబల వారిగా నమోదు చేసిన వారి పేర్లు చదివి వినిపించారు. ఇంకా ఎవరైనా తప్పి పోయిన వారున్న నివేదికలో (జాబితా )తప్పులు జరిగిన యెడల సరిదిద్దులలో సహాయంచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో దేగామ గ్రామ ముంపు బాధితులపునరావాస కమిటీఅధ్యక్షులు ఉయికసుదర్శన్,ప్రధానకార్యదర్శిపాములలక్ష్మన్,ఉపాధ్యక్షులు బొంగురాల లక్ష్మన్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహేందర్,జి పి ఓ అనసూయ, కారోబారి కానిందే గంగాధర్, ముంపు బాధితుల పునరావాస కమిటీ సభ్యులు పర్చకి సురేష్, గోధుమలకిష్టయ్య,గోధుమల అనిల్, పలువురు ముంపుకు గురి అన కుటుంబాల సభ్యులు,గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన చేప పిల్లలతో మత్స్యకారులకు మెరుగైన ఉపాధి : ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

**- కలెక్టర్‌తో కలిసి అశోక్ సాగర్‌లో చేప పిల్లల విడుదల**





**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 15(డీడీ9 వార్త) :** మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేసేందుకు నాణ్యమైన చేప పిల్లల పంపిణీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. మత్స్యాభివృద్ధి పథకం కింద 2025%-%26 సంవత్సరానికి జిల్లాలో చేప పిల్లలను చెరువులు, రిజర్వాయర్లలో వదిలే కార్యక్రమాన్ని భాగంగా శనివారం ఎడపల్లి మండలం జానకంపేట్‌లోని అశోక్ సాగర్ చెరువులో చేప పిల్లల విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డితో కలిసి చేప పిల్లలను లాంఛనంగా చెరువులో వదిలిన అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. ఈ సీజన్‌లో నిజామాబాద్ జిల్లాకు మొత్తం 4.54 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అశోక్ సాగర్ చెరువులో మాత్రం బొచ్చ, రోహు, బంగారు తీగ జాతులకు చెందిన 1,14,600 చేప పిల్లలను విడుదల చేసినట్లు వివరించారు. చేప పిల్లల రకాలు, సైజు, బరువు, నాణ్యత వంటి అంశాలను మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యుల సమక్షంలో సమగ్రంగా పరిశీలించి, లెక్కించిన అనంతరమే వదిలినట్లు పేర్కొన్నారు. చెరువులు, జలాశయాల్లో చేప పిల్లలను వదిలే ముందు మత్స్యకార సంఘాల సభ్యులు తప్పనిసరిగా వాటి నాణ్యతను పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ప్రమాణాలకు విరుద్ధంగా ఏవైనా సమస్యలు కనిపించిన వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సలహా ఇచ్చారు. ప్రతి చేప పిల్ల బతికేలా, ఉత్తమమైన విత్తనాల ఉత్పత్తి కోసం ప్రభుత్వం అన్ని దశల్లోనూ పకడ్బందీ పర్యవేక్షణ చేపడుతోందని సుదర్శన్ రెడ్డి తెలిపారు. నాణ్యమైన చేప పిల్లల ద్వారా మత్స్యకారుల ఆదాయ అవకాశాలను మరింతగా పెంచడమే లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, సుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఆంజనేయ స్వామి, మత్స్యకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ రూరల్ లో ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యత్వ నమోదు



**నిజామాబాద్, నవంబర్ 15 (డీడీ9 వార్త):** ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దీప్తి సుధాకర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో కమిటీ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ షేక్ జుబేర్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిచ్‌పల్లి మండల యువజన అధ్యక్షుడిగా కర్ని గంగాదాస్ ను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సమీర్ అహ్మద్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తామని, ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ మొత్తం మీద తన జెండాను ఎగురవేయడానికి కృషి చేస్తుందని తెలిపారు. అనేక మంది యువకులు ఆమ్ ఆద్మీ పార్టీలో చేరి తమ మద్దతు ప్రకటించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అర్బన్ కార్యదర్శి ఇంచార్జ్ సయ్యద్ మోసిన్, బీసీ అధ్యక్షుడు అలీ చౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి రైతులకు అండగా ఎమ్మెల్యే మదన్ మోహన్

**- మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**



**మీ సమస్యలన్నింటిలో నేను మీతోనే ఉంటాను**

కామారెడ్డి,నవంబర్ 15(డీడీ9 వార్త) : ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యపై ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందించారు. వరి కూతం సమయంలో 2 కిలోల అదనపు తరుగు తీసుకోవడం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని గుర్తించిన ఎమ్మెల్యే, జిల్లా కోఆపరేటివ్ అధికారి (%ణజూ%)తో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తాజా వరదల కారణంగా ధాన్యంలో వచ్చిన రంగు మార్పుల విషయాన్ని కూడా పరిగణలోకి తీసుకొని రైతుల పట్ల సానుభూతి చూపాలి, అలాంటి ధాన్యాన్ని తిరస్కరించకూడదని సంబంధిత అధికారులకు సూచించారు.ధాన్యం రవాణాకు కావాల్సిన లారీలు, వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని కూడా ఆదేశించారు.రైతులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ హామీ ఇస్తూ, మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, మీ సమస్యలన్నింటిలో నేను మీతోనే ఉంటాను, ఎటువంటి అన్యాయమూ జరగనివ్వను అన్నారు.

# బాన్సువాడ ఎల్లయ్య చెరువును పరిశీలించిన చీఫ్ ఇంజనీర్

**- కబ్జాలపై కఠిన చర్యలకు ఆదేశాలు**





**బాన్సువాడ, నవంబర్ 15(డిడి9 వార్త) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని ఎల్లయ్య చెరువు క్రమంగా కబ్జాలకు గురవుతోందన్న ఫిర్యాదులపై జిల్లా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు శనివారం పట్టణానికి విచ్చేసి చెరువును ప్రత్యక్షంగా పరిశీలించారు.స్థానిక బీజేపీ నాయకులు పలుమార్లు సాగునీటి, రెవెన్యూ, సబ్ కలెక్టర్ కార్యాలయాలకు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు కనిపించకపోవడంతో, వారు ఇటీవల రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యాలయాన్ని ఆశ్రయించారు. మంత్రి అందుబాటులో లేకపోవడంతో ఆయన సహాయకునికి ఫిర్యాదు అందజేయగా, వెంటనే శాఖ అధికారులకు సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో స్పందించిన అధికారులు, చీఫ్ ఇంజనీర్‌ను బాన్సువాడకు పంపగా, ఆయన 49 ఎకరాల విస్తీర్ణం గల ఎల్లయ్య చెరువు, దాని కాలువలు, కుంటల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తుప్తి ప్రసాద్, శంకర్ గౌడ్ చెరువు ప్రాంతంలో జరుగుతున్న కబ్జాలను వివరించి, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎల్లయ్య చెరువు పరిసరాల్లో సమగ్ర సర్వే నిర్వహించి, చెరువును రక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే చెరువుకు సంబంధించిన కాలువలు మరియు నీటి మార్గాలపై అక్రమంగా నిర్మాణాలు నిర్మించిన వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు అనిల్, పాశం భాస్కర్ రెడ్డి, వెంకట్, సాగునీటి శాఖ అధికారులు మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి

- ప్రజలలో నమ్మకం పెంచే విధంగా పోలీసు విధులను నిర్వర్తించాలి.
- సిబ్బంది క్రమశిక్షణ, మంచి ప్రవర్తనను అలవరుచుకోవాలి.
- విపిఓ విధానాన్ని అమలు చేసి సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలి.
- స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, పెండెన్సీ లేకుండా చూడాలి.

బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ పరిశీలన చేసిన, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.








**బజార్ హత్నూర్, నవంబర్, 15(%అఇ%9వార్త):-** వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం రోజు ఆదిలాబాద్ జిల్లాలోని బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్(ఐపీఎస్) పరిశీలించారు. ఈ సందర్భంగా మొదటగా ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి గురు స్వామి, ఎస్సై జి సంజయ్ కుమార్ లు ఎస్ పి కి ఒక పూల మొక్క అందజేసి ఆహ్వానించారు. తదుపరి పోలీస్ స్టేషన్ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని ఎస్ పి స్వీకరించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి పరిశుభ్రతను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాల స్థితిగతులపై ఆరా తీశారు. సిబ్బంది పరేడ్ నిర్వహించి, పరేడ్ యొక్క ఆవశ్యకతను, పోలీసు యూనిఫాం గొప్ప తనాన్ని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బందికి కేటాయించిన వస్తువులను వారి సర్వీస్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.పిదప ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. మండల పరిధిలోని ప్రజలతో సత్సంబంధాలను ఏర్పరచుకోవాలని,గ్రామాలను సందర్శిస్తూ ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామానికి విలేజ్ పోలీస్ అధికారిని కేటాయించి ఆ గ్రామంకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించాలని సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని తెలిపారు. గంజాయి, గుడుంబా, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రజలకు హన కల్పించాలని చెప్పారు. గంజాయి వల్ల భవిష్యత్తు నాశనం అవుతుందనే విషయాన్ని తెలియజేసి చైతన్య పరచాలని సూచించారు. ప్రజలలో పోలీసుల పట్ల ఉన్న గౌరవాన్ని నమ్మకాన్ని పెంచే విధంగా దర్యాప్తులను చేపట్టి పోలీస్ స్టేషన్లో ఎలాంటి పెండెన్సీ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. పోలీసు అక్క కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు కళాశాలల్లో, పాఠశాలలను సందర్శిస్తూ మహిళ విద్యార్థులను సందర్శిస్తూ ఉండాలనిసూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా, మర్యాదగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయిస్తూ వారికి శాశ్వత పరిష్కారం చూపించాలని తెలిపారు. సిబ్బంది మంచి ప్రవర్తన, క్రమశిక్షణను కలిగి ఉండాలని విధులలో నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. చిన్న చిన్న నేరాలు జరిగినప్పుడే వాటిని అరికట్టాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి విధులను పర్యవేక్షిస్తూ రికార్డుల నవీకరణ జరగాలని వారింట్లు, సమన్లు జారీ చేస్తూ నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలని తెలిపారు. మహిళల పట్ల వేధింపులపై చిన్నారుల పట్ల జరుగుతున్నేరాలపైబాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాటిని అరికట్టే దిశగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ రౌడీషీటర్లను, సస్పెక్ట్ షీట్లను తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని,వారిస్థితిగతులనుతెలుసుకుంటూ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఒక మొక్కను నాటి పచ్చదనం పరిశుభ్రత పై మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. మండల పరిధిలో సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆర్థిక నేరాలను అరికట్టడానికి డైల్ హండ్రెడ్ %ఐ% పెట్రో కార్ విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ ఉండాలని, రాత్రి సమయంలో మరింత గస్తీతిరుగుతూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి గురు స్వామి, ఎస్సై జి సంజయ్ కుమార్ పోలీస్సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహార దుకాణాలపై భారీ తనిఖీలు



**కామారెడ్డి,నవంబర్ 15(డిడి9 వార్త):** ఆహార భద్రత నియోజిత అధికారి బి. శిరీష, ఆహార భద్రత అధికారి జి. విక్రమ్ తో కలిసి కమారెడ్డి జిల్లాలోని పలు ఆహార దుకాణాలను శనివారం తనిఖీ చేశారు. తనిఖీల్లో కొన్ని ఉల్లంఘనలు గుర్తించబడినందున, సంబంధిత దుకాణదారులకు మెరుగుదల నోటీసులు జారీ చేయబడ్డాయి.అధికారులు ఆహార వ్యాపార నిర్వాహకులకు అన్ని లేబులింగ్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిందని హెచ్చరించారు.తద్వారా ప్రజలకు భద్రమైన ఆహారం అందేలా చూడాలని వారు పేర్కొన్నారు.

# కామారెడ్డి జిల్లా ఉపాధి అధికారిగా కిరణ్ కుమార్



**కామారెడ్డి,నవంబర్ 15(డిడి9 వార్త) :** జిల్లా ఉపాధి అధికారిగా మేకా కిరణ్ కుమార్ నియమితులయ్యారు. శనివారం ఆయన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందించారు.కిరణ్ కుమార్ ఇటీవలే గ్రూప్%-%1 పరీక్షలో విజయం సాధించి, ఈ నియామకం ద్వారా ఉపాధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్ జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర 4వ మహాసభ



**కామారెడ్డి,నవంబర్ 15(డిడి9 వార్త) :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో ఈ నెల 17, 18 తేదీలలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం రాష్ట్ర 4వ మహాసభ నిర్వహించబడనుంది అని సిటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు.శనివారం ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 10వ తేదీన జరిగిన జిల్లా మహాసభలో జిల్లా సమస్యలను ఎదుర్కొనే విధంగా జిల్లా కమిటీని ఎన్నిక చేసినట్లు రాబోయే మూడు సంవత్సరాల పాటు రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై పోరాటాలు, ఉద్యమాలు, యూనియన్ రక్షణ విధానాలు ఎట్లా ఉండాలో నిర్ణయించుకోవడానికి రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందువలన ప్రతి ఒక్క కార్మికులు ఈ మహాసభల్లో పాల్గొని వారిని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మహాసభలో కొత్త రాష్ట్ర కమిటీ ఎన్నికలు కూడా జరుగనుండటంతో కార్మికుల పూర్తి హాజరు ముఖ్యమని ఆయన అన్నారు.జిల్లా నాయకులు కిష్టా గౌడ్, వెంకటేష్, నర్సయ్య, ప్రమీల, దుర్గయ్య, పరశురాములు, కిష్టయ్య రెడ్డి, సోమలింగం, రామచంద్రం, వాణి, రాజమణి, లావణ్య, సత్తయ్య, గంగారాం, భాస్కర్, జావేద్, షబ్బీర్, వీరేశం, సాయిలు, గంగాధర్ తదితరులు మహాసభలో పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

- వర్కింగ్ జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలి
- పట్టణ ఆత్మీయ జర్నలిస్టుల సమావేశంలో నాయకులు



**కామారెడ్డి,నవంబర్ 15(డిడి9 వార్త) :** తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయూ) టీయూడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు వేణుగోపాల చారి, జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్ లు అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో యూనియన్ పట్టణ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యలు, న్యాయమైన డిమాండ్లు, హక్కుల సాధన కోసం వర్కింగ్ జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు పట్టాలు అందజేసి, ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజం మార్పు, అభివృద్ధి కోసం పాటు పడుతున్న జర్నలిస్టులను అన్నివిధాల ఆదుకోవాలన్నారు. అనంతరం రాజేశ్, శివ, అబిద్, అర్షద్ ,సురేష్ , శ్రీకాంత్, శ్రీనివాస్ లతో పట్టణ కమిటీని ప్రకటించారు. స్థానిక జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు ప్రశాంత్, గంగాధర్, శ్రీనివాస్, వెంకటేష్, రాజు, ప్రభాకర్ , సురేష్, రెహమాన్, అన్వర్, మాజిద్, ఆశయ్య, రజాక్, హరీశ్ , రమేష్ , రంజిత్, శశి, రమణ, ప్రభు , రాము, తదితరులు పాల్గొన్నారు.

# NMMS 2025 పరీక్ష తెలంగాణలో 23 నవంబర్ నిర్వహణ

**కామారెడ్డి,నవంబర్ 15(డిడి9 వార్త) :** తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థుల కోసం నేషనల్ మీన్స్-కాం-మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష 2025 లోని తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ పరీక్ష 23 నవంబర్ 2025, ఆదివారం ఉదయం 09:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించబడుతుంది.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ను 15 నవంబర్ 2025 నుండి రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల నిర్వాహకుల అధికారిక వెబ్సైట్ %ఎంవ్.వర్రీఅబ్బుఖు.ట్రఙీజ.ఱఅ% నుండి డౌన్లోడ్ చేసుకోవాలి. హాల్ టికెట్ డౌన్లోడ్ చేయడానికి విద్యార్థులు అప్లికేషన్ నంబర్ / రిజిస్ట్రేషన్ నంబర్, పాస్వర్డ్, మరియు జన్మతేదీను అందించాలి.పరీక్ష కామారెడ్డి డివిజన్లో 4, బాన్సువాడ డివిజన్లో 2 కేంద్రాల్లో నిర్వహించబడుతుంది. అధికారులు సూచిస్తున్నట్లు, విద్యార్థులు తమ హాల్ టికెట్, బాల్ పాయింట్ పెన్, పరీక్ష అట్టతో పరీక్షా కేంద్రానికి కనీసం ఒక గంట ముందే చేరుకోవాలి.

# బజార్ హత్నూర్లో కారు ఢీ కొట్టినప్రమాదంలో మరణించిన కుటుంబంను పరామర్శించిన ఎంపీ నగేష్




**బజార్ హత్నూర్, నవంబర్ 15(%అఇ%9వార్త ):** బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన కానిండే రాందాస్ కూతురు చెవుల రత్న, ఆమె కుమారుడు లక్ష్మణ్ వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చే క్రమంలో ఇటీవల కారు ఢీ కొట్టగా రత్న మృతి చెందినది. కొడుకు కాలు ఇరిగింది. ఆ కుటుంబం ను శనివారం రోజు సాయంత్రం ఆదిలాబాద్ ఎంపీగోడం నగేష్ ఆ కుటుంబం ను పరామర్శించి, ప్రమాదంకు సంబంధం గల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఎంపీ నిచాని కుటుంబ సభ్యుల బోరున విలపించి వారికీ%ఴ% జరిగిన అన్యాయంను ఆయనకు తెల్పి మాకు న్యాయం చేయించండి సారు అని గోడు వెళ్ళబోసుకొన్నారు.ఎంపీ తో పాటుగా నాయకులు అలికే గణేష్, కొత్త శంకర్, నాసం రమణ, మ్యాకల వెంకన్న, ప్రసన్నరావ్,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపెల్లి గంగాధర్, బొంద్ల వెంకట స్వామి,పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

# నూతన గృహ ప్రవేశాల్లో శ్రీమద్భగవద్గీత బహుకరణ

- డాక్టర్ సీతలే రమేష్



**బాన్సువాడ,నవంబర్ 15(డిడి9 వార్త) :** శనివారం బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామంలో ఇందూర్ ప్రవీణ్ యాదవ్ నూతన గృహప్రవేశం, అలాగే బీర్కూర్ మండలకేంద్రంలోని తమ్మలి శ్రీనివాస్ ల గృహప్రవేశ కార్యక్రమాలలో పాల్గొనడం ఒక ఆనందదాయకమైన అనుభూతిఅని సీతలే రమేష్ అన్నారు.ఈ పావన సందర్భాల్లో మన హిందూ ధర్మ సారాంశం %-% శ్రీమద్భగవద్గీత ను సత్కారంగా బహుకరించే అవకాశం కలగడం ఎంతో సంతోషకరం అని ఆయన అన్నారు. భగవద్గీతలోని ధర్మం, జ్ఞానం, నైతిక విలువలు ఈ కొత్త గృహాల్లో శాంతి%-%సమృద్ధులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.ఈయనవెంట పసుపుల రమేష్, కార్తీక్ పాల్గొన్నారు.

# కామారెడ్డి పోలీస్‌శాఖ తగిన కఠిన చర్యలు

- అంతర్రాష్ట్ర దోపిడీ ముఠాకు పిడి యాక్ట్ అమలు



**కామారెడ్డి, 15 నవంబర్ 2025:** జాతీయ రహదారులపై దోపిడీలు, దొంగతనాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి చోరీలు జరుపుతూ ప్రజల్లో భయాన్ని కలిగించిన అంతర్రాష్ట్ర దోపిడీ ముఠాపై కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ముఠా సభ్యులైన కృష్ణ బాబు షిండే, నమ్న రామ్ కిషన్ భోస్లే, రాథోడ్ అజిత్ రమేశ్ లపై పిడి యాక్ట్ అమలు చేశారు. అదేవిధంగా, ముఠా ప్రధాన నిందితుడు భాస్కర్ భాపురావ్ చవాన్ అలియాస్ భాస్యరాదారా రాజ్ పవార్ (27), నిజామాబాద్ మరియు నిర్మల్ జిల్లాల్లో 14 దారుణ దోపిడీలు,చోరీ కేసులలో పాల్పడ్డట్లు రికార్డు అయ్యింది. అతను ప్రస్తుతం నిజామాబాద్ సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నాడు.కామారెడ్డి జిల్లా కలెక్టర్ జారీ చేసిన పిడి యాక్ట్ ఉత్తర్వులను సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, గాంధారి వైఎస్ఐ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ వివిల్ నర్సింలు నిందితులకు జైలులో అందజేశారు. ఈ చట్టం ప్రకారం, నిందితులు ఒక సంవత్సరం బెయిల్ లేకుండా జైల్లోనే ఉంటారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ,ప్రజలకు హాని కలిగించేలా తరచూ నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. సమాజంలో భయాన్ని, అస్థిరతను కలిగించే వ్యక్తులను నిర్బంధించేందుకు పిడి యాక్ట్ అమలు తప్పనిసరి నేరాలు మానుకుని, సమాజంలో బాధ్యతయుత పౌరులుగా జీవించాలని పోలీస్ శాఖ ఎవరైనా సరైన చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేయదు అని అన్నారు.

## బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జాగృతిలో చేరిక



**నిజామాబాద్, నవంబర్ 15 (డీడీ9 వార్త) :** నిజామాబాద్ అర్బన్ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేసిన పుంద్ర నరేష్ రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన జాగృతి జనం బాట కార్యక్రమానికి ఆకర్షితుడై, ఆయన శనివారం మెదక్‌లో జరిగిన జనం బాట సభలో జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా పుంద్ర నరేష్ రెడ్డికి పలువురు జాగృతి నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ జాగృతి అడ్హాక్ కమిటీ బాధ్యులైన కరిపే రాజు వంజరి, యెండల ప్రసాద్ పటేల్, మీసాల శంకర్ నేత, అంబటి శ్రీనివాస్ సాయి నేత, పంచరెడ్డి మురళి పటేల్ తదితరులు పాల్గొని నరేష్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు

## సీపీఎం సీనియర్ కార్యకర్త కిష్టా గౌడ్ మృతికి నివాళి



**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 15 (డీడీ9 వార్త) :** బోధన్ పట్టణానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ కార్యకర్త కిష్టా గౌడ్ అనారోగ్యంతో నిన్న జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో మరణించారు. ఆయన అంతిమ కృత్యాలు బోధన్ పట్టణంలోని గంజి ప్రాంతంలో శనివారం నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు, సీనియర్ నాయకులు ఎం.గంగాధరప్ప, వెంకట్ రాములు, బోధన్ ఏరియా నాయకులు శంకర్ గౌడ్, వై.గంగాధర్, జిల్లా నాయకులు వెంకటేష్, సుజాత తదితరులు హాజరయ్యారు. వారు మృతదేహానికి పార్టీ జెండాను కప్పి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ నేతలు ఆయన విద్యార్థి దశ నుంచీ అనేక ప్రజా ఉద్యమాల్లో భాగస్వామి అయి, క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధికి కృషి చేసినట్లుగా గుర్తుచేశారు. ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి సిరుపాలింగం పాటలు పాడుతూ నివాళులు అర్పించారు. జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రజల కోసం పని చేసే, కుటుంబ సమస్యల కంటే ప్రజా సమస్యలను ముందుగా భావించే నిబద్ధ కార్యకర్తను పార్టీ కోల్పోయిందని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తర్వాత జరిగిన అంతిమయాత్రలో పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొని, ఆయనకు చివరి నివాళులు అర్పించారు.

## కొప్పర్గలో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం, చోరీ

**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 15 (డీడీ9 వార్త) :** బోధన్ మండలంలోని కొప్పర్గ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు రైతు చిన్న సాయిలు కు చెందిన వ్యవసాయ పొలం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి, అందులోని విలువైన రాగి తీగలు (కాపర్ వైర్), ఇతర భాగాలను చోరీ చేశారు. శనివారం ఉదయం పొలం దగ్గరకు వెళ్లిన రైతుకు ట్రాన్స్ ఫార్మర్ విడిభా గాలు పడేసినవి కనిపించడంతో విద్యుత్ పోలీసులు అధికారులకు సమాచారం అందించారు.



## గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అగ్రోచైర్మన్



**బాన్సువాడ,నవంబర్ 15(డిడి9 వార్త) :** బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల బరంగెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ గంగాధర్ యాదవ్ ఇంట్లో శనివారం గృహప్రవేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వారితోపాటు బాన్సువాడ సొసైటీ డైరెక్టర్ రేంజర్ల సాయిలు, బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోండ్ల శ్రీనివాస్, యువ నాయకులు శశి కాంత్,ఏఎంసీ డైరెక్టర్ గోండ్ల రాజు, అవుగి రావు దేశాయ్, లాలయ్య, వీరేశం మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.ఈ గృహప్రవేశ కార్యక్రమంలో స్థానికులు, యువత నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు కొత్త ఇంటికి శుభాకాంక్షలు తెలుపుతూ.

## బోధన్ కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతం

**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 15 (డీడీ9 వార్త) :** బోధన్ న్యాయస్థానంలో శనివారం జరిగిన ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా వివిధ కోర్టులలోని 708 కేసులు పరిష్కారం అయ్యాయని ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవ కమిటీ అధ్యక్షురాలు డి. వరూధిని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిష్కారాల ద్వారా జరిమానా రూపంలో రూ. 13,06,999 లు ప్రభుత్వ ఖజానాకు సమకూరిందని ఆమె వివరించారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు త్వరగా న్యాయం అందించడంతో పాటు, న్యాయస్థానాలపై పని భారం కూడా తగ్గిందని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ అగ్ర నేతలు అక్రమాలకు పాల్పడ్డారు

**మెదక్ జిల్లా, నవంబరు 15:** మాజీ మంత్రులు కేటీఆర్‌హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్‌నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. (శనివారం) మెదక్ జిల్లాలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాలో పర్యటిస్తున్నానని వివరించారు. సోషల్ మీడియాలో మాత్రమే బీఆర్ఎస్ ఉందని. అందుకే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడిపోయిందని విమర్శలు చేశారు.కేటీఆర్ ప్రజల్లోకి రావాలి. మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా మానేసి ప్రజల్లోకి రావాలని సూచించారు. బీఆర్ఎస్ కేడర్ వేలమంది తమతో టచ్‌లో ఉన్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని. ఇప్పుడు వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నల వర్షం కురిపించారు. తామే ప్రధాన ప్రతిపక్షంగా పనిచేస్తామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారని. కానీ కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ఫూర్తితోనే తాము ప్రజల కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు కవిత.రైతులను బలిచేస్తున్నారు.'బీఆర్ఎస్‌కు చెందిన పెద్ద రైతుల కోసం చిన్న రైతులను బలిచేస్తున్నారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో ఉండటంతోనే రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చారని రైతులు చెబుతున్నారు. బీఆర్ఎస్ నేతలు గంగుల కమలాకర్,



నవీన్ రావు ఓ ల్యాండ్ కోసం ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. వీరంతా కేసీఆర్‌ను తప్పుదోవ పట్టించి అక్రమాలకు పాల్పడ్డారు. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి కౌడిపల్లి ఎస్టీ బాలుర వసతి గృహం పేరిట రూ 1.5 లక్షల కిరాయి వస్తోంది. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఈ హాస్టల్‌ను మార్చాలి. ఆర్‌ఆర్‌ఆర్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ. కోటి ఇవ్వాలి. లేదంటే భూమికి భూమి ఇవ్వాలి' అని కవిత సూచించారు.హరీశ్‌రావు నిర్లక్ష్యం చేశారు. 'కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ మంత్రిగా హరీశ్‌రావు ఉన్నారని. ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేశారు. ఎత్తు పెంచితే కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు పోతున్నాయి. మెదక్ జిల్లాలో అభివృద్ధి దారుణంగా ఉంది. మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఉద్యమ కారులను ఏనాడూ పట్టించుకోలేదు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి. మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారు. మెదక్ జిల్లాలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత ఇబ్బంది పడుతోంది' అని కవిత విమర్శించారు.బతుకులు మారలేదు. 'కాళేశ్వరం ద్వారా మెదక్ జిల్లాలో 1.50 లక్షల ఎకరాలకు నీళ్లు రావాలి.. ఒక్కచుక్క కూడా నీళు రాలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదు. జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు తెలియవు. సామాజిక తెలంగాణ సాధనే మా లక్ష్యం. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కొంత అభివృద్ధి జరిగింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏమి చేయలేదు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయి. ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తోంది' అని కవిత ఉద్ఘాటించారు.

# మేడారం భక్తులకు అలర్ట్ నవంబర్ 16 నుంచి ప్రత్యేక బస్సులు

**మేడారం:** తెలంగాణలో మేడారం జాతర కు చాలా ప్రాధాన్యత ఉంది. లక్షలాది మంది భక్తులు ఈ జాతరకు తరలి వస్తుంటారు. అయి తే ఈ జాతర ప్రతి ఏటా జరగదు. రెండేళ్లకు ఒకసారి జరుగు తుంది. దీంతో అమ్మలను దర్శించుకుని.. మొక్కులను చెల్లించుకునేందుకు ఏపీ, తెలంగాణ నుంచే కాక పక్క రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. వచ్చే సంవత్సరం అనగా 2026 జనవరిలో మేడారం జాతర జరగనుంది. జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు ఈ జాతర జరగనుంది ఈక్రమంలో తెలంగాణ ఆర్టీసీ.. భక్తులకు శుభవార్త చెప్పింది. నవంబర్ 16 నుంచే మేడారానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆ వివరాలు..వచ్చే సంవత్సరం అనగా 2026, జనవరిలో నాలుగు రోజుల పాటు జరిగే మేడారం మహాజాతర కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపేందుకు సిద్ధం అవుతోంది. జాతర వచ్చే సంవత్సరం జరగబోతుంది. కానీ భక్తులు మాత్రం.. ఇప్పటి నుంచే వెళ్లి అమ్మలను దర్శించుకుంటారు. ఈ క్రమంలో మేడారం వెళ్లే భక్తుల కోసం నవంబర్ 16 నుంచే ప్రత్యేక బస్సులు నడపనున్నారు. అది కూడా హనుమకొండ నుంచి.



ఈమేరకు ఆర్టీసీ అధికారులు ఒక ప్రకటన చేశారు.హనుమకొండ నుంచి మేడారం జాతరకు వెళ్లాలనే భక్తుల కోసం.. రేపటి నుంచి అనగా నవంబర్ 16 నుంచి ప్రత్యేక బస్సులు ప్రారంభం అవుతాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. భక్తుల రద్దీకి అనుకూలంగా వీటిని కేటాయిస్తామని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ శుక్రవారం ప్రకటించారు. హనుమకొండ నుంచి మేడారానికి ఉదయం 6.10 గంటల నుంచి రాత్రి 8.20 గంటల వరకు.. అలానే మేడారం-హనుమకొండకు ఉదయం 5.45 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు.ప్రత్యేక బస్సులకు సంబంధించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకుంటే.. హనుమకొండ బస్టాండ్‌లో 24 గంటలపాటు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అలానే మేడారం వెళ్లే ప్రత్యేక బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత బస్సు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని వరంగల్ ఆర్ఎం తెలిపారు. హనుమకొండ నుంచి మేడారం వెళ్లే పల్లె వెలుగు సర్వీసుల్లో పెద్దలకు రూ.130, పిల్లలకు రూ.80 ఛార్జీలుగా నిర్ణయించారు. అలానే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో పెద్దలకు రూ.180, పిల్లలకు రూ.110 ఛార్జీ ఉంటుందని ఆర్ఎం వివరించారు. అలానే వచ్చే ఏడాది జరగబోయే మేడారం జాతర కోసం తెలంగాణ నుంచి 4 వేల బస్సులు నడిపించబోతున్నారు.

# విద్యార్థులకు గుడ్ న్యూస్ ఇకపై మెనూలో

**సిద్దిపేట జిల్లా, నవంబరు 15 :** గురుకుల విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా మటన్, చికెన్‌లాగా.. ఇప్పటి నుంచి చేపలు కూడా మెనూలో ఉండేలా.. చూస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో చేపల కూరతో కూడిన భోజనం కూడా ఉండాలని తన దృష్టికి మంత్రి వాకిటి శ్రీహరి తీసుకువచ్చారని గుర్తుచేశారు.చేప పిల్లల పెంపకంలో పొరపాట్లు: మంత్రి పొన్నం ప్రభాకర్‌మంత్రి శ్రీహరి ఆకాంక్షలకు అనుగుణంగా గురుకుల మధ్యాహ్న భోజన మెనూలో చేపల కూరతో కూడిన భోజనాన్ని వడ్డించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. (శనివారం) హుస్నాబాద్‌లో తెలంగాణ మంత్రు లు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. చేప పిల్లల పెంపకంలో గత ప్రభుత్వంలో కొన్ని పొరపాట్లు జరిగాయని విమర్శించారు. చేప పిల్లల సైజు చిన్నగా ఉండటంతో కొంత ఇబ్బందులు వచ్చాయని పేర్కొన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.హుస్నాబాద్‌కు ఇప్పుడు మూడు లక్షల చేప పిల్లలు ఇచ్చామని వివరించారు. ఇంకో 60 వేల చేప పిల్లలు ఇవ్వాలని సంబంధిత మంత్రి వాకిటి శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. ఎల్లమ్మ చెరువుని సందర్శించడానికి వచ్చే టూరిజం పర్యాటకులు చేపలు కొనుక్కునేలా చేపల మార్కెట్ ఉండాలని సూచించారు. అక్కన్నపేట ఫోర్ లైన్ రోడ్డుకు రూ.50 కోట్ల నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు మంత్రి పొన్నం



ప్రభాకర్.గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపద అభివృద్ధి జరిగేలా గోపాల మిత్రలు ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. వారి సమస్యలని వెంటనే పరిష్కరించాలని మంత్రి శ్రీహరిని కోరుతున్నానని పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో నిర్మించే వెటర్నరీ హాస్పిటల్ నూతన భవనాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మించాలని మంత్రి శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. అసంపూర్తిగా ఉన్న మోడరన్ చేపల మార్కెట్‌ను కూడా పూర్తి చేయాలని కోరారు. ఇక్కడ వెటర్నరీ పోస్టును వెంటనే మంజూరు చేయాలని మంత్రి శ్రీహరికి వినతి పత్రం సమర్పించారు పొన్నం ప్రభాకర్. హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తా: మంత్రి వాకిటి శ్రీహరివెను కబడిన వర్గాల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.122.22 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో 84 కోట్ల చేపపిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలని రాష్ట్రంలో ఉన్న 26వేల చెరువుల్లో ఉచిత చేప పిల్లలు పంపిణీ చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది మత్స్య కారుల కుటుంబాలు మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్నాయని వివరిం చారు మంత్రి వాకిటి శ్రీహరి.చేపల ఉత్పత్తి కేంద్రాలని పెంచి గణనీయంగా ఇతర ప్రాంతా లకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా మని వెల్లడించారు. అత్యాధునిక సదుపాయాలతో ఫిష్ మార్కెట్లు కూడా ఏర్పాటు చేస్తామని వ్యాఖ్యానించారు. గుర్తింపు పొందిన మత్స్యకారులకు రూ.1.40 లక్షలతో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకువచ్చామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల సహకారంతో హాస్టల్స్‌లో ఉండేలా మధ్యాహ్న భోజనంలో చేపల వంటకం అమలు అయ్యేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. హుస్నాబాద్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే ఎలా

**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ పార్టీ రౌడీయిజం, గుండాయిజం మొదలుపెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమరిృంచారు. బీఆర్ఎస్ కార్యకర్తపై జరిగిన దాడిని ఖండించారు. తాము పదేండ్లు అధికారంలో ఉన్నామని, ఎన్నో ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందినా ఎప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ వలే ప్రతిపక్షాలపై దాడులు చేయలేదన్నారు. జూబ్లీహిల్స్ రహమత్‌నగర్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌ను కేటీఆర్ పరామర్శిం చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కార్యకర్తలు ఎవ్వరూ దిగులు చెందొద్దని, కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని ప్రతి కార్యకర్తను కంటికిరెప్ప లా కాపాడుకుంటామని చెప్పారు. ఆపదొస్తే అన్ని వేళల్లో అండగా ఉంటాని తెలిపారు. తమ



కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలన్నారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని చెప్పారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తమకు గతంలో 80 వేలు ఓట్లు వస్తే ఈ ఉప ఎన్నికలో 75 వేల ఓట్లు వచ్చాయని, ఇన్ని కుట్రలు, రిగ్గింగ్ చేసినా మా ఓట్లు కేవలం 5 వేలు మాత్రమే తగ్గాయన్నారు. కచ్చితం గా భవిష్యత్తులో జూబ్లీహిల్స్ నియోజకవ ర్గంలో గులాబీ జెండా ఎగరవేసి తీరుతామని స్పష్టం చేశారు.తాను అహంకారం తగ్గించుకో వాలన్న రేవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ చేసిన విజయోత్స వ ఊరేగింపుతోనే ఎవరిది అహంకారమో తేలిపోయిందని కేటీఆర్ అన్నారు. గతంలో మేము అనేక ఉప ఎన్నికలు గెలిచాము, కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. అందుకని ఆ పార్టీ గుర్తును గాడిద మీద వేసి ఊరేగించా మా అని ప్రశ్నించారు. ఒక్క ఉప ఎన్నిక గెలిచినందుకే ఇంత ఎగిరి పడడం అవసరం లేదని చురకలంటించారు. ఎవరిది అహంకారమో ప్రజలు నిర్ణయిస్తారన్నారు. జూబ్లీహిల్స్ నేతలు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించానున్నామని చెప్పారు. కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి బలముంటే అజారుద్దీన్‌కు టికెట్ ఎందుకివ్వలేదు

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రాజ్యాంగబద్ధంగా గెలిచినట్లు నటించిన సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీకి బలముంటే అజారుద్దీన్‌కు టికెట్ ఎందుకివ్వలేదు అని రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి చాలా సర్వేల్లో రేవంత్ రెడ్డి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రాబల్యం కంటే నవీన్ యాదవ్‌కు ప్రాబల్యం ఎక్కువ అని తేలింది. మళ్లా నేను(రేవంత్ రెడ్డి) గెలిచినట్లు ప్రజలను మభ్య పెడుతున్నారు. ఒక వేళ నిజంగా ఆయన నేతృత్వంలో పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బలముంటే అజారుద్దీన్‌కు ఎందుకు




టికెట్ ఇవ్వలేదు. ఎంఐఎం నుంచి ఓడిపోయినా నవీన్ యాదవ్‌కు టికెట్ ఇచ్చారు. అంటే మీ పార్టీ గెలుస్తదన్న నమ్మకం నీకే లేదు అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి దాసోజు శ్రవణ్ వ్యాఖ్యానించారు.కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కూడా బీజేపీ గణేశ్‌ను పట్టుకొచ్చిటికెట్ ఇచ్చారు. గద్దర్‌ను వాడుకుని ఆయన బిడ్డకు ఉప ఎన్నికలో టికెట్ ఇవ్వలేదు. గద్దర్ మీద గౌరవం ఉంటే, ప్రజాపాలనపై విశ్వాసం ఉంటే గద్దర్ బిడ్డ వెన్నెలకు టికెట్ ఇవ్వాలి. గణేశ్‌కు టికెట్ ఇచ్చారు. జూబ్లీహిల్స్‌లో కూడా అజారుద్దీన్‌కు టికెట్ ఇవ్వకుండా నవీన్ యాదవ్‌కు టికెట్ ఇచ్చారు. సొంత పార్టీలో ఉన్న వారిని ఖతం చేస్తూ బీజేపీ, ఎంఐఎం వారితో కొమ్ముకాస్తున్నారు రేవంత్ రెడ్డి. జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలిచాడు.. రేవంత్ రెడ్డి గెలవలేదు.. నా పథకాలు అమలు చేయకపోయినా గెలిచానని రేవంత్ రెడ్డి అనుకుంటే పొరపాటు అని దాసోజు శ్రవణ్ సూచించారు.

## ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి అరుదైన పురస్కారం




**రాజమండ్రి, నవంబరు 15 :** కామన్ హెల్త్ మహిళా సదస్సులో ఐదు రోజుల పాటు పాల్గొన్నానని రాజమండ్రి బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో మాట్లాడటం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సదస్సులో తనకు రెండు అరుదైన గౌరవాలు లభించాయని ఉద్ఘాటించారు. శనివారం)రాజమండ్రిలో పురందేశ్వరి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు.అణుశక్తి కి సంబంధించి అణుబాంబులు తయారు చేయాలని భారతదేశం ప్రకటించిందని గుర్తుచేశారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించటం ద్వారా ప్రజలు స్పష్టమైన సందేశం ఇచ్చారని చెప్పుకొచ్చారు. రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని వివరించారు. పొగాకు రైతుల విషయంలో కేంద్ర ప్రభుత్వంతో తాను మాట్లాడానని తెలిపారు.కొవ్వూరులో రెండు రైళ్లు, అనపర్తిలో జన్మభూమి రైలు హాల్ట్ సాధించామని నొక్కిచెప్పారు. మొంథా తుఫాను ప్రభావంతో వాటిల్లిన నష్టంపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని పేర్కొన్నారు. అలాగే, గోదావరి పుష్కరాలపై అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో శాఖాపరమైన విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాలపై వెంటనే అంచనాలు రూపొందించాలని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాలు జారీ చేశారు.

## ఏపీ మద్యం కుంభకోణం అనిల్ చోకరా అరెస్ట్



**అమరావతి, నవంబరు 15 :** ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ49 అనిల్ చోకరా ను నిన్న(శుక్రవారం) ముంబైలో అరెస్టు చేశారు సిట్ అధికారులు. ఆయనను విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించి విచారణ చేపట్టారు. అయితే ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. (శనివారం) విజయవాడ ఏసీబీ కోర్టులో అనిల్ చోకరాని హాజరుపరచనున్నారు సిట్ అధికారులు. ఏ1 కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏ7 ముప్పిడి అవినాశ్‌రెడ్డిలకు సంబంధించిన బ్లాక్ మనీని వైట్‌గా మార్చడంలో అనిల్ చోకరా కీలక నిందితుడుగా ఉన్నారని సిట్ అధికారులు తెలిపారు.కాగా, ముంబై కేంద్రంగా షెల్ కంపెనీల ద్వారా నిధులను చట్టవిరుద్ధంగా అనిల్ చోకరా మళ్లించినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఆ ధనాన్ని మద్యం సిండికేట్‌లకు, అప్పటి ప్రభుత్వ పెద్దలకు ముడుపులు చెల్లించడానికి ఉపయోగించారని దర్యాప్తులో నిర్ధారించారు. రూ.77.55 కోట్లను ఆదాన్, లీలా, స్పై నుంచి ముంబైకి చెందిన నాలుగు షెల్ కంపెనీల ద్వారా బ్లాక్ మనీ మార్పిడి చేసినట్లు సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. చట్టానికి దొరకకుండా ఉండేలా మళ్లీ 32 ఇతర షెల్ కంపెనీలకు వివిధ మార్గాలుగా నగదు పంపిణీ చేసినట్లు సిట్ అధికారులు నిర్ధారించారు. అయితే, మనీ ల్యాండరింగ్ కేసులో గతంలో అనిల్ చోకరా రెండుసార్లు అరెస్టు అయిన విషయం తెలిసిందే.

## జనవరి 10 వరకు తుంగభద్ర నీరు



**బళ్లారి(బెంగళూరు):** తుంగభద్ర జలాశయంనుంచి పంట కాలువలకు జనవరి 10వ తేదీ వరకు నీరు వదిలేలా ఐసీసీ సమావేశంలో నిర్ణయించారు. పంట కోతలు పూర్తయ్యే వరకు వదలాలని తీర్మానించారు. శనివారం బెంగళూరులోని నీటిపారుదల శాఖ భవనంలో జలవనరుల శాఖ, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఐసీసీ కమిటీ చైర్మన్ మంత్రి శివరాజ్ తంగడిగే అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.తుంగభద్ర బోర్డులోని కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇంజనీర్లు, బోర్డు చైర్మన్‌తోపాటు బళ్లారి, సిరుగుప్ప, కంప్లి, కొప్పళ, విజయనగర, రాయచూరు ఎమ్మెల్యేలు, మంత్రులు నాగేంద్ర, గణేష్, బోసురాజు, రాఘవేంద్ర హిత్నాల్, రైతు సంఘం నాయకులు హాజరయ్యారు. తుంగభద్ర జలాశయంలో శుక్రవారానికి 75.989 టీఎంసీల నీరు నిల్వ ఉందనీ, ప్రస్తుతం డ్యాం ఆయకట్టులో పంటను కాపాడేందుకు నీటిని వినియోగించేలా తీర్మానించారు. జనవరి నాటికి డ్యాం పరిధిలో ఉండే అన్ని కాలువలకు నీరు వదలాలని నిర్ణయించారు. ఇందులో ఇప్పటివరకూ ఆంధ్ర కోటా కింద దిగువ, ఎగువ కాలువలకు వదిలిన నీరు.. ఇంకా ఇవ్వాల్సిన దానికి సంబంధించి లెక్కలు వేశారు. సమావేశంలో రైతు సంఘం నాయకుడు.. రబీ పంటలకు నీరు వదలాలని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం, జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ.. జనవరి 10 వరకూ అన్ని కాలువలకు నీరు వదులుతామన్నారు.తరువాత తాగునీటి కోసం నిల్వ చేస్తామన్నారు. క్రస్ట్ గేట్లు అమర్చే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. డ్యాం భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. రైతులు, రైతు సంఘం నాయకులు పరిస్థితిని అర్థం చేసుకోవాలని సూచించారు. డ్యాంలో నీరు అలాగే ఉంచితే క్రస్ట్ గేట్లు ఆమర్చడం సాధ్యం కాదన్నారు. ఈసారి క్రస్ట్ గేట్లు ఆమర్చకపోతే వచ్చేఏడాది జలాశయానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున జనవరి నాటికి నీరు వదిలేసి, క్రస్ట్ గేట్లు అమర్చుతామని తేల్చిచెప్పారు.

## ఏపీలో తప్పిన మరో ప్రైవేట్ బస్సు ప్రమాదం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో ఓ ప్రైవేట్ బస్సు ప్రమాదానికి బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ బస్సు అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం మిడుతూరు గ్రామ సమీపంలో అర్ధరాత్రి రోడ్డుపై నిలబడ్డ లారీని ఢీ కొట్టింది. ఈ సమయంలో పదుల సంఖ్యలో ప్రయాణికులు బస్సులో ఉన్నారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు .అయితే ప్రమాదం వల్ల ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బస్సును. లారీని అక్కడి నుంచి తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ముందు ఆగి ఉన్న లారీని బస్సు డ్రైవర్ గమనించకపోవడం, లారీని రహదారిపై నిలిచి ఉంచడంతో లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గత కొద్ది రోజుల క్రితం హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారిపై కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది సజీవల విషయం తెలిసిందే. ఈ ఘటనతో రెండు తెలుగు రాష్ట్రాల్లో విషాదఛాయలు నెలకొన్నాయి.

## ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది

**విశాఖపట్నం, నవంబరు 15:** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. 6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలని ఆలోచన చేశామని వివరించారు. (శనివారం) సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం ఏర్పాటుకు సీఎం చంద్రబాబు సమక్షంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం– ఏపీ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, గొట్టిపాటి రవికుమార్, ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఎండీ జెరెమీ జర్గెన్స్, ఏపీ ప్రభుత్వ సీఎస్ కె.విజయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు మంత్రి నారా లోకేష్.డేటా సెంటర్ ఇప్పుడు సాకారమైందని చెప్పుకొచ్చారు. ఇలాంటి డేటా సెంటర్లు వినియోగించి విద్యుత్ తయారు చేయటం ఓ సవాల్ అని ఉద్ఘాటించారు. అలాగే తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ముఖ్యమైన అంశమని తెలిపారు. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే వ్యయం ఎక్కువ అవుతోందని పేర్కొన్నారు. ఆ వ్యయం పెరుగకుండా ఆధునిక టెక్నాలజీలపై సీఎం చంద్రబాబు ఆలోచన చేశారని.. ఈ క్రమంలోనే వాటిని నిజం చేస్తున్నారని వివరించారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పనిచేస్తుందని




నొక్కిచెప్పారు మంత్రి నారా లోకేష్.సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తే దానిని తక్షణమే అమలు చేయాలని ఆదేశిస్తారని పేర్కొన్నారు. అందుకే తామంతా వాటిని సాకారం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.ఇంధన వ్యవస్థల భద్రత అత్యంత కీలకం: జెరెమీ జెర్గెన్స్ ఏఐ ట్రాన్సిషన్ సమయంలో ఇంధన వ్యవస్థల భద్రత అత్యంత కీలకమైన అంశమని ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఎండీ జెరెమీ జెర్గెన్స్ తెలిపారు. ఏపీలో ఇంధన భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవటం అభినందనీయమని చెప్పుకొచ్చారు. విద్యుత్ ఉత్పత్తి, ఇంధన భద్రత విషయంలో భారత్‌లో వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయని వివరించారు. ఇలాంటి సమయంలో వ్యవస్థల రక్షణ అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. ఇందుకు అవసరమైన నిపుణులైన మానవ వనరులను తయారు చేసుకోవాల్సి ఉందని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా స్వావలం బన సాధించాలంటే ఈ తరహా కేంద్రాలు అవసరమని జెరెమీ జెర్గెన్స్ పేర్కొన్నారు.విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యం: మంత్రి గొట్టిపాటి రవికుమార్సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం కేవలం టెక్నాలజీ కోసం మాత్రమే కాదని.. ఇంధన వ్యవస్థల రక్షణ కోసం కూడా అవసరమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఏపీ 160 గిగావాట్ల గ్రీన్ విద్యుత్ ఉత్పత్తి దిశగా భారీ పెట్టుబడులు తీసుకువస్తుందని వివరించారు. ఈ సమయంలో విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు. అందుకే సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం చేసుకుంటున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## వైజాగ్‌కు కొత్త పేరు చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు


**విశాఖపట్నం:** పెట్టుబడుల జాతర కొనసాగుతోంది.. సాగర తీర నగరంలో సీఐఐ భాగస్వామ్య సదస్సు కొనసాగుతోంది. దేశ, విదేశాలకు చెందిన ప్రముఖ వ్యాపార, పారిశ్రామిక సంస్థలు పెట్టుబడులతో తరలివచ్చాయి. గత రెండు రోజులుగా రూ.లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయి. ఈ సదస్సుకు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మలతో పాటుగా పలు దేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. మొత్తం రెండు రోజుల్లో రూ.11.92 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 400 అవగాహన ఒప్పందాలు కుదిరాయని ప్రభుత్వం తెలిపింది. ఈ ఒప్పందాల వల్ల మొత్తం 13.32 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం చెబుతోంది.మరోవైపు సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు వైజాగ్ (%ఎ్గూ+%)కు సరికొత్త నిర్వచనం చెప్పారు. వి – విజన్ (దార్శనికత), ఐ – ఇన్నోవేషన్ (ఆవిష్కరణ), జడ్ – జీల్ (ఉత్సాహం), ఏ – యాస్పిరేషన్ (ఆశయం), జీ – గ్రోత్ (వృద్ధి) అంటూ వివరించారు. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సరైన వేదిక అని, వ్యాపార నిర్వహణలో వేగం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) అందరికీ




అర్థమయ్యేలా, రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను వివరించేలా, అందరి సహకారాన్ని, అభివృద్ధిని కోరుతూ రెండు రోజుల పాటు ఒక సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగు దేశం పార్టీ కూడా దీనిపై ట్వీట్ చేసింది. 'చంద్రబాబు గారు, లోకేష్ గారు కలిసి వైజాగ్ నగరానికి ఒక కొత్త నిర్వచనం ఇచ్చారు. ఈ సీఐఐ భాగస్వామ్య సదస్సుతో అది మరింత స్పష్టమైంది. ఈ మధ్యనే వైజాగ్ అంటే గూగుల్ అని చెప్పుకున్న జనం ఇప్పుడు వైజాగ్ అంటే "ఒక విజన్ తో వినూత్నంగా, ఉత్సాహంగా అందరి ఆకాంక్షలను నెరవేర్చేలా అభివృద్ధి చేయబడుతున్న నగరం" అని చెప్పుకుంటున్నారు' అంటూ ట్వీట్ చేశారు.విశాఖ పట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సుకు దేశ, విదేశాల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలకు గిరిజన సంప్రదాయాలతో ఘన స్వాగతం లభించింది. ఈ సదస్సు విశాఖ నగరాన్ని సందడిగా మార్చింది. సదస్సు ప్రాంగణంలో అందరిలోనూ ఉత్సాహం కనిపించింది. వివిధ దేశాలు, సంస్థల నుంచి వచ్చిన ప్రముఖులు సదస్సు బోర్డుల వద్ద ఫోటోలు దిగుతూ ఆనందించారు. ఏపీ పెవిలియన్‌లోకి అడుగుపెట్టగానే, అది ఒక ఎలక్ట్రానిక్ ప్రపంచంలోకి ప్రవేశించినట్లు అనిపించింది. ఈ సదస్సులో పాల్గొన్న వారందరూ ఎంతో ఉత్సాహంగా కనిపించారు. ఈ సదస్సు శుక్ర, శనివారాల్లో నిర్వహిస్తోంది ఏపీ ప్రభుత్వం. ఈ సదస్సుతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు వస్తాయని అంచనా వేస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలలో వారికి రిజర్వేషన్లు

**అమరావతి, నవంబరు 15 :** ప్రభుత్వ ఉద్యోగాలలో ట్రాన్స్‌జెండర్ల రిజర్వేషన్లకు సంబంధించి.. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆరు నెలల్లోగా ట్రాన్స్‌జెండర్లకు అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకా లలో రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టాలని ఆదేశిస్తూ కీలక తీర్పు ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మెగా డీఎస్సీ చేపట్టిన సంగతి తెలిసిందే. మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకుపైగా ఉపాధ్యా య ఉద్యోగాలను భర్తీ చేశారు. అయితే మెగా డీఎస్సీలో ట్రాన్స్ జెండర్లకు రిజర్వేషన్ కల్పించలేదంటూ.. ఏలూరు జిల్లాకు చెంది న రేఖ హైకోర్టులో పిటిషన్ వేశారు. డీఎస్సీలో ట్రాన్స్‌జెండర్ వర్గానికి పోస్టులు నోటిఫై చేయలేదని.. దీంతో అధికారులు తనను ఉద్యోగానికి ఎంపిక చేయలేదంటూ రేఖ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. పోస్టులు కేటాయించకపోవడమేది సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు.ఈ నేపథ్య ంలో ఈ పిటిషన్ మీద విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. ఇరువర్గాల వాదనలు వింది. అనంతరం ఆరు నెలల్లోగా అన్ని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్ల కోటా అమలు చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. అలాగే పిటిషనర్‌ను స్కూల్ అసిస్టెంట్‌గా నియమించే విషయాన్ని కూడా పరిగణించాలని




స్పష్టం చేసింది. జస్టిస్ న్యాపతి విజయ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో వివక్ష ఎదుర్కొంటున్నారని. వారిని తిరిగి జనజీవనంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటుగా అన్ని రంగాల్లో వారికి అవకాశం కల్పించడానికి ఒక సమగ్రమైన విధానం అవసరమన్నారు. కేంద్రం తెచ్చిన ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణ చట్టం–2019 అనుసరించి రాష్ట్ర ప్రభుత్వాలు.. విద్య, ఉద్యోగ అవకాశాల్లో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు కల్పించాలని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది.2019లో సుప్రీంకోర్టు ట్రాన్స్‌జెండర్ హక్కుల పరిరక్షణ చట్టం తెచ్చింది. ఈచట్టం ప్రకారం కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు ఇప్పటికే ట్రాన్స్‌జెండర్లకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇంకా ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లను అమలు చేయలేదు. ఈ నేపథ్యంలోనే ఆరు నెలల్లోగా ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.ఉద్యోగాలలో సమాన అవకాశాలు కల్పించడంతో పాటుగా ట్రాన్స్‌జెండర్లను జనజీవనంలోకి తీసుకువచ్చేందుకు రిజర్వేషన్లు అవసరమని హైకోర్టు పేర్కొంది. మరోవైపు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెనికి చెందిన ట్రాన్స్‌జెండర్( ఉమెన్) రేఖ.. మెగా డిఎస్‌సిలో 671వ ర్యాంక్ సాధించారు. అయితే ట్రాన్స్‌జెండర్ కోటా లేకపోవడం వలన ఆమెను స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో రేఖ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.

## జగన్ హయాంలో పారిశ్రామిక వేత్తలను తరిమేశారు

**విశాఖపట్నం, నవంబరు 15:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏపీకి పెట్టుబడులు తీసుకురావడానికి ఎంతగానో కృషి చేస్తోందని ఉద్ఘాటించారు. కానీ జగన్ అండ్ టీమ్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు.(శనివారం)విశాఖపట్నం వేదికగా మీడియాతో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడారు.పెట్టుబడులపై తమ ప్రభుత్వాన్ని విమర్శించడమే జగన్ అండ్ కో పనిగా పెట్టుకున్నారని ఫైర్ అయ్యారు.మొదటగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తే దాన్ని దాటిపోతున్నాయని వివరించారు. జగన్ ఐదేళ్లు పెట్టుబడులను ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. జగన్ హయాంలో రాష్ట్రం నుంచి పారిశ్రామిక వేత్తలను తరిమేశారని మండిపడ్డారు. చంద్రబాబుకు సీఎం పదవి ముఖ్యం కాదని.. రాష్ట్ర భవిష్యత్తు



మాత్రమే ముఖ్యమని ఉద్ఘాటించారు.కూడా మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ ఆలోచనతో మరింతమంది పెట్టుబడుదారులు ముందుకు వస్తున్నారని నొక్కిచెప్పారు.రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వంపై సంతృప్తిగా ఉన్నారని వివరించారు. విశాఖపట్నం పెట్టుబడుల సదస్సును సోషల్ మీడియాలో యువత కూడా స్వాగతిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే పెట్టుబడులకు మద్దతుగా భారీస్థాయిలో యువత పోస్టులు పెడుతున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా వైసీపీ అండ్ కోకు జ్ఞానోదయం కలగాలని హితవు పలికారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి పెట్టుబడులు ఏపీకి మరిన్ని రావాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆకాంక్షించారు.

## కేసులు తేలేదాకా ఆస్తులు విడుదల చేయవద్దు

హైదరాబాద్: వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ స్తంభింపజేసిన ఆయన ఆస్తులను విడుదల చేయరాదంటూ సీబీఐ శుక్రవారం హైకోర్టుకు నివేదించింది. జగతి పబ్లికేషన్స్, ఇందిర టెలివిజన్ కరెంట్ ఖాతాల నిర్వహణ నిమిత్తం హామీగా సమర్పించిన ఆస్తులను సీబీఐ కోర్టులో కేసులు తేలేదాకా విడుదల చేయరాదని కోరింది. కరెంట్ ఖాతాల నిర్వహణలో భాగంగా 2012లో ఇదే కోర్టు ఆదేశాలతో..హామీగా సమర్పించిన మూడు స్థిరాస్తులను విడుదల చేయాలంటూ జగతి పబ్లికేషన్స్, జనని ఇన్‌ఫ్రా, ఇందిర టెలివిజన్లు పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ జే శ్రీనివాసరావు విచారణ చేపట్టారు. సీబీఐ ప్రత్యేక న్యాయవాది శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపిస్తూ జగన్ కేసు దర్యాప్తు




సందర్భంగా జగతికి చెందిన సుమారు రూ.46.82 లక్షలున్న కరెంట్ ఖాతాలను స్తంభింపజేశామని తెలిపారు. అయితే మీడియా నిర్వహణ, ఉద్యోగులను పరిగణనలోకి తీసుకుని షరతులతో హైకోర్టు అనుమతించిందని తెలిపారు. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా పడింది.

# రాహుల్ రాజకీయ అపరిపక్వత

బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పులో విపక్షం పట్ల విముఖత ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించడం అన్నది లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రతిపక్ష కూటమి మహాగట్ బంధన్‌కు కేవలం 35 సీట్లు మాత్రమే లభించం ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించినా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. ప్రక్రియ మొత్తం తప్పుగా సాగిందన్నారు. బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా ఎప్పటికప్పుడు వివరిస్తున్నా రాహుల్ మాత్రం మాయలో న ఉంచి బయటపడడం లేదు. కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారనడానికి లేదు. నితీశ్ కుమార్‌కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదు. జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నాలు కూడా ఫలించలేదు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడు గా మాత్రమే పరిగణించారు. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజల విషయాలను ప్రస్తావించడంలో కరాహుల్ విఫలం అయ్యారు. ఇరవై సంవత్సరాల నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనను కూడా గుర్తు చేసుకున్నారు. అయితే అనేక రంగాలలో నితీశ్ పాలనా తీరును కూడా ప్రజలు గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిహారీలు ఓటు వేసిన తీరుతెన్నులకు ఎవరూ సహేతుకమైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. బిహార్ ప్రజలను ఒక ప్రత్యామ్నాయ దార్శనికతతో ఉత్తేజితులను చేయడంలోను, మార్పునకై ఒక ప్రగాఢ ఆకాంక్షను వారి మనసుల్లో నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమే ముంది. బిహార్‌లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి. ఎన్నికలు సమీపించిన తరుణంలో బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇకపోతే హామీలు కూడా బాగా పనిచేశాయి. రూ.10వేల నగదు బదిలీ ఓటర్లకు లంచంగా ఇవ్వడమే, సందేహం లేదు. అధికార కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆ వాగ్దానాలు అన్నిటినీ నెరవేరుస్తుందా? చూడాలి.ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో పురుషులతో (62.8) పోలిస్తే ఓటేసిన మహిళల శాతం (71.6) దాదాపు 9 శాతం ఎక్కువ. ఏవీటిలో ఎక్కువ శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులకే పడ్డాయి. ముఖ్యంగా.. ఎన్నికలకు ముందు ఆగస్టు 29న నితీశ్ సర్కారు ప్రకటించిన 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను గేమ్ చేంజర్‌గా చెప్పొచ్చు. ఆ పథకం కింద.. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు వ్యాపారం చేసుకోవడానికి సీడ్‌మనీ కింద రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. 1.4 కోట్ల మంది బిహారీ మహిళలకు ఈ సొమ్ము సరిగ్గా ఎన్నికలకు ముందు అందింది. అలాగే.. బాలికలకు ఉచిత విద్య, సైకిళ్లు, యూనిఫారాల వంటి పథకాలు, వితంతు పింఛన్ల పెంపు వంటి పథకాలతో మహిళల ఓట్లు పెద్ద ఎత్తున ఎన్డీయేకిపడ్డాయి.



ముస్లింలు, యాదవుల(ఎంవై) ఓట్లపై కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గట్టిగా నమ్మకం పెట్టుకుంటే.. వారికి దీటుగా ఎన్డీయే కూటమి మహిళలు-ఈబీసీలు మంత్రాన్ని పఠించింది. బీజేపీ ఒకవైపు సంప్రదాయ అగ్రకులాలవారి ఓట్లపై దృష్టి సారించగా.. జేడీయూ కుర్మీలు, ఈబీసీల ఓట్లపై దృష్టి సారించిందిమరోవైపు.. కూటమిలోని లోక్‌జనశక్తి, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీలు దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టడంలో కీలకపాత్ర పోషించాయి. సీమాంచల్ ప్రాంతంలో ముస్లింల ఓట్లు అత్యధికంగా మజ్లిస్ పార్టీకే పడ్డాయి. ముస్లిం ఓట్లలో చీలిక.. మహాగట్‌బంధన్ కు బలమైన పట్టున్న ప్రాంతాల్లో కూడా ఓటమికి కారణమైంది. ఆర్జేడీకి కోర్ ఓట్ బ్యాంకు అయిన యాదవుల ఓట్లు సైతం ఈసారి చీలి.. కొందరు ఎన్డీయేవైపు మొగ్గుచూపినట్టు సమాచారం.తొలగని జంగిల్‌రాజ్ భయం: బిహార్ ఓటర్లలో చాలామందికి.. ఒకప్పటి జంగిల్ రాజ్ భయం ఇంకా తొలగిపోలేదు. బిహారీలనగానే ఇతరప్రాంతాల్లో ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని.. నితీశ్ పాలనతో ఆ మరక పోయి, బిహార్‌ను గౌరవంగా చూస్తున్నారనే భావన చాలా మంది బిహారీల్లో ఉంది. ఎప్పటిలాగానే ఈసారి కూడా బిహార్‌లో మోదీ మ్యాజిక్ కొనసాగింది. ఆయన సభలు, సంక్షేమ పథకాలు.. తటస్థంగా ఉన్న ఓటర్లను ఎన్డీయే వైపు సంఘటితం చేయడంలో కీలకపాత్ర పోషించాయి. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 13 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పట్నాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. చొరబాటుదారులకు ఆర్జేడీ-కారగ్రెస్ మద్దతు ఉందని.. ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకుతిన్నాయని, ఆటవిక పాలన కొనసాగించాయని పదేపదే గుర్తుచేశారు. రాష్ట్రంలోని పెద్దలందరూ ఆర్జేడీ పాలనలో సాగిన అరాచకాల గురించి ఈ తరం యువతకు తెలపాలని పిలుపునిచ్చారు.

---

# ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

- పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం
- మొత్తం 9మంది మృత్యువాత



**శ్రీనగర్,నవంబర్15:** జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మండుగురు మృతి చెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

# ఏంటో.. అలా చనిపోతుంటారు





- పరిటాల రవి, వివేకా హత్య కేసుల్లోనూ
- సాక్షులు, నిందితుల వరుస మరణాలు
- కీలక వ్యక్తుల అనుమానాస్పద మృతి

రెండు దశాబ్దాల క్రితం సంచలనం సృష్టించిన టీడీపీ నేత, మాజీ మంత్రి పరిటాల రవి హత్య కేసులోనూ, 2019 ఎన్నికల ముందు జరిగిన మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరుడు, జగన్ బాబాయ్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ కీలక సాక్షులు, నిందితులు వరుసగా అనుమానాస్పద రీతిలో మరణించారు. అనంతపురం టీడీపీ ఆఫీసులో పరిటాల రవిపై కాల్పులు జరిపిన పటోళ్ల శ్రీనివాస రెడ్డి అలియాస్ మొద్దు శీను అదే అనంతపురం జిల్లా జైలులో హత్యకు గురయ్యాడు. పరిటాల హత్యకు ముందు పలుమార్లు రెక్కీ నిర్వహించిన వ్యక్తులు పులివెందులకు చెందినవారు కావడం.. పులివెందులలో రవిపై కేసు పెట్టించి అక్కడికి రప్పించే ప్రయత్నం చేయడం.. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోలీసు అధికారులతో పరిటాల రవిని పదే పదే తనిఖీల పేరుతో ఇబ్బందులకు గురి చేయడం వెనుక జగన్ ఉన్నారంటూ అప్పట్లో ఆరోపణలు బలంగా వినిపించాయి. ఆ తర్వాత 2019 మార్చి 15న వివేకానంద రెడ్డి పులివెందులలో సొంత ఇంట్లోనే దారుణహత్యకు గురయ్యారు. అయితే జగన్ మీడియాలో గుండెపోటుతో మరణించినట్లు తొలుత ప్రచారం చేశారు. ఇళ్లంతా రక్తం ఉన్నా ఆనవాళ్లు లేకుండా కడిగేసి.. వివేకా నుదుటిపై గొడ్డలి వేట్లు లోతుగా ఉన్నా కనపడకుండా కుట్లు వేయించి హడావుడిగా అంతిమ సంస్కారాలకు సిద్ధమయ్యారు. వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీత తండ్రి ఒంటిపై గాయాలను చూసి అనుమానం వ్యక్తం చేయడంతో అర్ధరాత్రి జరిగిన హత్య వెలుగులోకి వచ్చింది. అప్పటి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు జగన్ తన రోత మీడియాలో 'నారాసుర రక్తచరిత్ర' అంటూ కల్పిత కథనాన్ని వండి వార్చారు. సానుభూతితో ఎన్నికల్లో విజయం సాధించి తర్వాత కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారు. ఈ కేసులో జగన్ సోదరుడు, ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, ఆయన తండ్రిపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు కేసుల్లోనూ కీలక సాక్షులు, నిందితులు అనుమానాస్పదరీతిలో మరణించారు. గత జగన్ ప్రభుత్వంలో తిరుమల పరకామణిలో డబ్బులు లెక్కిస్తూ కాజేసిన రవికుమార్‌ను పట్టుకున్న నాటి టీటీడీ విజిలెన్స్ ఏవీఎసవో సతీశ్ కుమార్ ఇప్పుడు అనుమానాస్పదరీతిలో మరణించారు.

# నౌగాం పేలుడు దురదృష్టకరం

## ఫోరెన్సిక్ నిపుణలకు కేసు అప్పగింత

## జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్

**శ్రీనగర్,నవంబర్15:**జమ్ము కాశ్మీర్ ఫరీదాబాద్ లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం 9 మంది దుర్మరణం చెందగా.. 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. నౌగామ్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఈ పేలుడు సంభవించింది. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగింది. ఈ ఘటనపై జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్ స్పందించారు. ప్రమాదానికి సంబంధించి పలు విషయాలను వెల్లడించారు. జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్ మీడియాతో మాట్లాడుతూ... ' నౌగాం పోలీస్ స్టేషన్ లో పేలుడు సంభవించింది. ఇదొక దురదృష్ట ఘటన. దీనిపై ఎలాంటి ఊహాగానాలు చేయవద్దు. నౌగాం పోలీస్ స్టేషన్ ఓపెన్ ఏరియాలో పేలుడు పదార్థాలు ఉంచాము. ప్రొసీజర్ ప్రకారం ఫోరెన్సిక్ నిపుణులకు అప్పగించాము. గత రెండు రోజుల నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాల ప్రొసీజర్ కొనసాగుతోంది. మా పోలీస్ సిబ్బంది శాంపిల్ ప్రాసెసింగ్ చాలా జాగ్రత్తగా నిర్వహించారు.



అయినప్పటికీ దురదృష్టవశాత్తు శుక్రవారం రాత్రి 11. 20 గంటలకు యాక్సిడెంట్ జరిగింది. ఈ ఘటనపై ఎలాంటి ఊహగణాలు వద్దు. ఇది ఒక దురదృష్టకర సంఘటన మాత్రమే. ఈ ప్రమాదంలో 9 మంది మరణించారు. మృతుల్లో ముగ్గురు ఎఫ్ఎస్ఎల్ నిపుణులు కూడా ఉన్నారు. 27 మంది పోలీసులు గాయపడ్డారు. ప్రస్తుతం వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నాము. ఈ ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నాము' అని డీజీపీ నలిన్ ప్రభాత్ వెల్లడించారు.

# 2024లో ఓడించారట, 2027లో లేకుండా చేస్తారట, ఇదొక కొత్త కథ



**బిహార్ :** బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం సమాజ్?వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఆయన, తమను 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేయగా, ఉత్తర్?ప్రదేశ్?లో ఎన్నికలు మరో రెండేళ్ల సమయం ఉన్నా ఇప్పటి నుంచే అక్కడ రాజకీయాలు వేడెక్కుతున్నట్లు కనిపిస్తున్నాయి. సంస్థల పేరు మార్చే పోటీ మొదలైంది: అఖిలేశ్‌లఖ్?నవూలోని అధికార వ్యవస్థకు పోటీగా కొంతమంది నాయకులు ఇప్పుడు సంస్థల పేర్లు మార్చడానికే పోటీ పడుతున్నారని అఖిలేశ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా అధికార పార్టీ శాఖలా మార్చేశారన్న భావన ప్రజల్లో పెరుగుతోందని పరోక్షంగా అన్నారు. పేర్లు ప్రస్తావించకపోయినా, ఇటీవల ఉత్తర్?ప్రదేశ్ ఎన్నికల్లో ప్రజాభిమానాన్ని కోల్పోయిన నాయకులే ఇప్పుడు తిరిగి రాబోయే విజయాల కథలు రాస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. "లఖ్?నవూలో పేర్లు మార్చడంలో పోటీ పెరిగిపోయింది. ఇప్పుడు ఎన్నికల సంఘానికీ వికాస్ అని పేరు పెట్టేశారట! గత ఎన్నికల్లో ఓడిపోయినవాళ్లు 24లో మేమే ఓడించాం. 27లో మేమే తొలగిస్తాం, సొంత పీడీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అంటూ కొత్త కథలు చెబుతున్నారు" అని అఖిలేశ్ పోస్ట్ చేశారు. ఇదే వ్యాఖ్యను ఆయన ఇటీవల జరిగిన ఒక బహిరంగ సభలో కూడా పునరుద్ఘాటించారు. వారికి బాగా తెలుసు!"ఫైజాబాద్ పేరును మార్చినట్టు, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా వికాస్ అని పిలుస్తున్నారు. కానీ ప్రజలు మోసపోరు. '24లో వారిని ఓడించాం 27లో మరింత బలంగా ఎదుగుతాం. పీడీఏ ప్రభుత్వం తెస్తాం' అని చెబుతుంటే ప్రజలు నమ్ముతున్నారా లేదా వారికి బాగా తెలుసు" అని ఇటీవల అన్నారు. అయితే ఇప్పుడు అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యల తర్వాత రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. అఖిలేశ్ యాదవ్ ఇప్పుడు స్పష్టంగా సమాజ్?వాదీ పార్టీని 2027 సమరానికి సిద్ధం చేస్తున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తమ కోర్ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడంతో పాటు, బీఎస్పీ ఖాళీ చేసిన స్పేస్‌ను ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారని అభిప్రాయపడుతున్నారు. బీజేపీ ఒక మోసం!అయితే అంతకుముందు మరో పోస్ట్ పెట్టారు. బిహార్ ఎన్నికల ఫలితాలకు సంబంధించి మాట్లాడారు. బీజేపీ ఎన్నికల కుట్ర మరోసారి బయటపడిందని వ్యాఖ్యానించారు. అందుకే బిహార్?లో వాళ్లు వాడిన ట్రిక్? బంగాల్?, తమిళనాడు, ఉత్తర్?ప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల్లో అది సాధ్యం కాదని తెలిపారు. ఇకపై అలాంటి ఆడనివ్వమని చెప్పారు. సీసీటీవీ లాగా, తమ పీపీటీవీ ఉంటుందని చెప్పారు. తమ వాచ్‌డాగ్ అప్రమత్తంగా ఉండి బీజేపీ ప్రణాళికలను అడ్డుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీజేపీ ఒక పార్టీ కాదని, మోసమని ఆరోపించారు.

# ఇది ఇండియా కూటమికి ఓ పాఠం



**తమిళనాడు :** యావత్ దేశం ఆసక్తికనబరిచిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకూటమి ప్రభంజనం సృష్టించింది. రెండు విడతల్లో 243 స్థానాలకు జరిగిన ఎలక్షన్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డేయేకూటమి 202 స్థానాల్లో జయభేరి మోగించింది. ఇక అధికారంలోకి రావాలనుకున్న ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గత ఎన్నికల్లో సాధించిన సీట్లలో సంగం కూడా దక్కించుకోలేక చితికిలపడింది. కేవలం 34 స్థానాలతో సరిపెట్టుకుంది. ఈ నేపథ్యంలో బీహార్‌లో ఇండియా కూటమి ఓటమిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీహార్ ఫలితాలు ఇండియా కూటమికి ఓ పాఠం అని పేర్కొన్నారు. ఈ మేరకు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు. ఎన్నికల్లో విజయం కోసం తీవ్రంగా కృషి చేసిన ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌కు కూడా అభినందనలు తెలిపారు. 'ఎన్నికల ఫలితాలు సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక, సైద్ధాంతిక సంకీర్ణాలు, రాజకీయ సందేశంపై ఆధారపడి ఉంటాయి. ఇండియా కూటమిలో అనుభవజ్ఞులైన రాజకీయ నాయకులు ఉన్నారు. సవాళ్లను పరిష్కరించేందుకు వ్యూహాత్మకంగా ప్రణాళిక వేయగల సామర్థ్యం కలిగిన నాయకులు ఉన్నారు. ఈ ఫలితాలు ఇండియా కూటమికి ఓ పాఠం లాంటివి. దీంతో ఎంతో నేర్చుకోవాలి' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘంపై కూడా స్టాలిన్ విమర్శలు చేశారు. ఈ ఫలితంలో ఈసీపై వచ్చిన ఆరోపణలను పూర్తిగా కొట్టిపారేయలేమని వ్యాఖ్యానించారు. ఈసీ ప్రతిష్ట దిగజారిపోయిందన్నారు.

# కేంద్ర మాజీ మంత్రిని సస్పెండ్ చేసిన బీజేపీ




**న్యూఢిల్లీ:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల కావడంతో పార్టీ అసమ్మతి నేతలపై రాష్ట్ర బీజేపీ కొరడా ఝులిపించింది. పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి ఆర్కే సింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందున ఈ చర్య తీసుకుంది. నరేంద్ర మోదీ ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రిగా, కేంద్ర హెూంశాఖ మాజీ కార్యదర్శిగా ఆర్కే సింగ్ పనిచేశారు. ఆర్కే సింగ్ ఎన్నికల సమయంలో పలువురు ఎన్డీయే నేతల అవినీతి, ఫ్యాక్షనిజంపైన ఆరోపణలు చేయడంతో పాటు శాంతిభద్రతల నిర్వహణపై ఎన్నికల కమిషన్‌ను బహిరంగంగానే తప్పుపట్టారు. మొకామాలో జరిగిన హింసాకాండపై ప్రభుత్వ యంత్రాంగం, ఎన్నికల కమిషన్‌పై విమర్శలు గుప్పించారు. డిప్యూటీ సీఎం సమ్రాట్ చౌదరి, అనంత్ సింగ్ సహా నేరచరిత్ర ఉన్న నేతలను ఓడించాలన్నారు. ఆర్కే సింగ్‌తో పాటు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన అభియోగంపై ఎమ్మెల్సీ అశోక్ కుమార్ అగర్వాల్, ఆయన భార్య, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్‌ను సైతం బిహార్ బీజేపీ సస్పెండ్ చేసింది. అశోక్ అగర్వాల్ తన కుమారుడు సౌరవ్ అగర్వాల్‌ను కతిహార్ నుంచి వీఐపీ అభ్యర్థిగా నిలబెట్టారు.

# నౌగామ్ పేలుడు ప్రమాదవశాత్తు జరిగింది - దీనిపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హెూంశాఖ



**జమ్ముకశ్మీర్:** జమ్ముకశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుపై కేంద్ర హెూం మంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ పేలుడు ధాటికి 9మంది మరణించగా, 32మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హెూం మంత్రి త్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు. "హరియాణాలోని టెర్రర్ మాడ్యూల్‌పై దర్యాప్తు చేస్తున్న సమయ ంలో భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నాం. వాటిని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని బహిరంగ ప్రదేశంలో భద్రంగా ఉంచాం. తరువాత వాటిని ప్రామాణిక, నిర్దేశిత విధానంలో ఫోరెన్సిక్, రసాయన పరీక్షకు పంపాం. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు ఉండడం వల్ల గత రెండు రోజులుగా ఈ ప్రక్రియ నిరంతరంగా జరుగుతూనే ఉంది. అయితే ఆ పేలుడు పదార్థాలు చాలా సున్నితమైనవి కావడం వల్ల, నిపుణుల పర్యవేక్షణలో వాటిని జాగ్రత్తగా నిర్వహిస్తున్నాం. అయితే నవంబర్ 14 రాత్రి 11.20 గంటల సమయంలో ప్రమాదవశాత్తు భారీ పేలుడు సంభవించింది. ఈ దురదృష్టకరమైన ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోగా, 27 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ తీవ్రంగా దెబ్బతింది. చుట్టుపక్కల ఉన్న కొన్ని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. పేలుడుకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. దీనిపై ఊహాగానాలు అనవసరం."- ప్రశాంత్ లోఖండే, కేంద్ర హెూం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీఉగ్రదాడి కాదు!ఇంతకు ముందు జమ్ముకశ్మీర్ పోలీస్ చీఫ్ నళిన్ ప్రభాత్ మాట్లాడుతూ, నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడు ప్రమాదవశాత్తు జరిగిందని, ఎలాంటి ఉగ్రదాడి జరగలేదని పేర్కొనడం గమనార్హం."పేలుడు ధాటికి ఒక ఎస్ఐఏ (రాష్ట్ర దర్యాప్తు సంస్థకు చెందిన అధికారి), ఎఫ్ఎస్ఎల్ బృందంలోని ముగ్గురు, ఇద్దరు క్రైమ్ ఫోటోగ్రాఫర్?లు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ఆ బృందంతో సంబంధమున్న ఒక టైలర్? మరణించారు. మరో 27 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు రెవెన్యూ అధికారులు, పక్కనే ఉన్న ముగ్గురు పౌరులు గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారికి అక్కడే చికిత్స అందిస్తున్నారు. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు పోలీసులు సంఘీభావం తెలుపుతున్నారు" అని డీజీపీ నళిన్ ప్రభాత్ తెలిపారు. మేమే పేల్చాం! మరోవైపు ఈ పేలుడుకు పాల్పడింది తామేనని జైషేకు అనుబంధ సంస్థ అయిన పీపుల్స్- యాంటీ ఫాసిస్టు ఫోర్స్ (పీఏఎఫ్ఎఫ్) ప్రకటించింది. అయితే ఈ ప్రకటనను డీజీపీ ఖండించారు. ఇది నౌగామ్? పేలుడు కేవలం ప్రమాదవశాత్తూ జరిగిందని స్పష్టం చేశారు. భారీ ఉగ్రకుట్ర భగ్నంఇటీవలే దిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రధాన కారణం వైట్?కాలర్ టెర్రరిస్ట్ డాక్టర్ ఉమర్ మహ్మద్. వాస్తవానికి ఈ పేలుడుకు ముందే జమ్ముకశ్మీర్? పోలీసులు భారీ ఉగ్ర కుట్రను ఛేదించారు. హరియాణాలోని ఫరీదాబాద్? నుంచి అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్?తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. హరియాణాలోని ఫరీదాబాద్?లో డా.ముజమ్మిల్, డా.అదీల్?ను అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారికి కారు ఇచ్చిన పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ మహ్మద్ భయపడ్డాడు. దీనితో అతడు ఎర్రకోట సమీపంలో కారుతో వచ్చి భారీ పేలుడు జరిపినట్లు పోలీసు వర్గాలు గుర్తించాయి. డీఎన్ఏ టెస్ట్‌లో ఉమర్ ఆ పేలుడులో మరణించినట్లు నిర్ధరణ కూడా అయ్యింది. ఈ కేసుపై ఇంకా దర్యాప్తు కొనసాగుతున్న వేళ, జమ్ముకశ్మీర్?లో ఈ పేలుడు జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.

# డాక్టర్ డ్రెస్‌లో సూసైడ్ బాంబర్ ఉమర్



**ఢిల్లీ:** పేలుడు కు పాల్పడిన డాక్టర్ ఉమర్ మహమ్మద్ ఫొటో ఒకటి ప్రస్తుతం బయటకు వచ్చింది. వైద్యుడి డ్రెస్సు లో ఉన్న ఫొటో వైరల్ అవుతోంది. అందులో తెల్లకోటు వేసుకొని, మెడలో స్టెతస్‌కోప్‌తో ప్రాణాలను కాపాడే వ్యక్తిగా ఉమర్ కనిపించాడు. పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ నబీ ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈనెల 10వ తేదీన సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఢిల్లీలో పేలుడుకు పాల్పడిన విషయం తెలిసిందే. ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్‌దగ్గర ఉన్న సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. జమ్మూకశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌ను పోలీసులు బయటపెట్టిన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్టైన డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌తో డాక్టర్ ఉమర్‌కు లింకు ఉన్నట్లు తేల్చారు. అదీల్, షకీల్‌ను అరెస్టు చేశారు. ఆ ఇద్దర్నీ అరెస్టు చేసినట్లు తెలుసుకున్న ఉమర్.. ఫరీదాబాద్ నుంచి తప్పించుకున్నాడు. దొరికిపోతానన్న భయంతో తెలుపురంగు హుందాయ్ ఐ20 కారులో ఢిల్లీకి వచ్చిన ఉమర్.. అక్కడ తన వాహనాన్ని తానే పేల్చుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డట్లు అనుమానిస్తున్నారు.

# బీజేపీ కంటే 15లక్షల ఓట్లు ఎక్కువ వచ్చినా సీట్ల రేసులో వెనుకంజ




**బిహార్ :** అసెంబ్లీ ఎన్నికల ఓట్ల వైచిత్రం గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈసారి సీట్ల రేసులో ఏకైక అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. కానీ ఓట్ల రేసులో నంబర్ 1 స్థానంలో ప్రతిపక్ష ఆర్‌జేడీ నిలవడం గమనార్హం. అత్యధికంగా 89 సీట్లను సాధించిన బీజేపీకి 20.8 శాతం ఓట్లే పడగా, 25 సీట్లకు పరిమితమైన ఆర్‌జేడీకి ఏకంగా 23 శాతం ఓట్లు పడ్డాయి. 2020 ఎన్నికల్లోనూ దాదాపు ఇంతే శాతం ఓట్లను లాలూ పార్టీ పొందింది. ఓట్ల శాతం చెక్కుచెదరనప్పటికీ, సీట్ల సంఖ్య భారీగా తగ్గిపోవడం అనేది ఆర్‌జేడీకి ఆందోళన కలిగించే అంశం. మొత్తం మీద బిహార్ అధికార పీఠం కోసం జరిగిన పోరులో మరోసారి లాలూ-తేజస్విలను దురదృష్టమే వెంటాడింది. ఓట్ల వాటా చెక్కు చెదరకున్నా - సీట్లు డౌన్‌విపక్ష మహా ఘట్బంధన్ కూటమికి పెద్ద దిక్కు ఆర్‌జేడీ. ఈసారి ఆ పార్టీ 143 సీట్లలో పోటీ చేయగా, 25 సీట్లనే గెలుచుకోగలిగింది. రాష్ట్రంలో 23 శాతం ఓట్లను ఆర్‌జేడీ పొందింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ 144 స్థానాల్లో పోటీచేసి, 75 సీట్లను కైవసం చేసుకుంది. ఆనాడు ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన ఆర్‌జేడీకి 23.11 శాతం ఓట్లు పడ్డాయి. ఈ లెక్కన గత ఎన్నికల కంటే ఈసారి లాలూ పార్టీకి ఓట్లు కొంతమేర తగ్గాయి. అయినప్పటికీ ఓట్ల వాటాలో నంబర్ 1 స్థానంలోనే నిలవడం విశేషం. ఓట్ల వాటా పెద్దగా చెక్కు చెదరనప్పటికీ, సీట్ల సంఖ్య 75 నుంచి 25కు తగ్గిపోవడం అనే అంశం ఆర్‌జేడీ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేసింది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ పార్టీకి ఇంతకంటే దారుణంగా 22 సీట్లే వచ్చాయి. మళ్లీ ఈసారి అంతటి కనిష్ఠ స్థాయికి సీట్లు తగ్గిపోవడం లాలూ-తేజస్విలను షాక్‌లోకి నెట్టేసింది. కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేసి దాదాపు 43 లక్షల ఓట్లను పొందింది. హస్తం పార్టీ గత ఎన్నికల్లో 19 సీట్లను సాధించగా, ఈసారి 6 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్‌కు 2010 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతక ంటే అధ్వానంగా 4 సీట్లే వచ్చాయి. బీజేపీ కంటే ఆర్‌జేడీకి 15 లక్షల ఎక్కువ ఓట్లుఈ ఎన్నికల్లో ఆర్‌జేడీకి 1.15 కోట్ల ఓట్లు పడ్డాయి. బీజేపీకి దాదాపు 1 కోటి ఓట్లు పడ్డాయి. బీజేపీ కంటే ఆర్‌జేడీకి 15 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. బీజేపీకి అత్యధి కంగా 89 అసెంబ్లీ సీట్లు వచ్చినా, ఆర్‌జేడీ కంటే తక్కువ ఓట్లు ఎందుకు పడ్డాయి ? అంటే, బీజేపీ 101 స్థానాల్లోనే పోటీ చేయగా, ఆర్‌జేడీ 143 సీట్లలో పోటీ చేసింది. బీజేపీ కంటే 42స్థానాలో ఆర్‌జేడీ సాధించిన ఓట్ల సంఖ్య పెరిగింది.

# బీబీసీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా



**న్యూయార్క్ :** తన ప్రసంగాన్ని ఎడిట్ చేసి తప్పుగా ప్రసారం చేసిన బీబీసీ వార్తాసంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. పనోరమా సిరీస్ డాక్యుమెంటరీ కోసం ట్రంప్ ప్రసంగాన్ని బీబీసీ వాడుకున్నది. కానీ ఆ ప్రోగ్రామ్‌లో ప్రజల్ని రెచ్చగొట్టే రీతిలో ట్రంప్ ప్రసంగాన్ని ఎడిట్ చేశారు. ఈ అంశంలో బీబీసీ సంస్థ ఇప్పటికే క్షమాపణలు చెప్పింది. ఆ కంపెనీలో పనిచేస్తున్న ఇద్దరు ఉన్నద ఉద్యోగులు కూడా రాజీనామా చేశారు. కానీ ట్రంప్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఆ వార్తా సంస్థపై లీగల్ చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. నష్టపరిహారాన్ని కూడా వసూల్ చేయనున్నట్లు చెప్పారు. కొన్ని రోజుల క్రితం ట్రంప్‌కు సారీ చెప్పిన బీబీసీ సంస్థ.. ఆయనకు నష్ట పరిహారాన్ని ఇచ్చేందుకు నిరాకరించింది. అయితే శుక్రవారం ఎయిర్ ఫోర్స్ వన్‌లో రిపోర్టర్లతో మాట్లాడిన ట్రంప్.. వచ్చే వారం బీబీసీపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆ సంస్థపై కనీసం బిలియన్ నుంచి 5 బిలియన్ల డాలర్ల పరిహారాన్ని కోరనున్నట్లు వెల్లడించారు. 2021, జనవరి 6వ తేదీన చేసిన ప్రసంగాన్ని బీబీసీ తప్పుగా ఎడిట్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. క్యాపిటల్ హిల్ హింసకు ప్రేరేపించినట్లు ఆ ప్రసంగంలో ఉన్నది. ఈ ఘటనతో లింకున్న బీబీసీ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవ్, న్యూస్ హెడ్ దెబోరా టర్నెస్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు టీవీకే అధినేత విజయ్ లేఖ



ప్రముఖ తమిళ నటుడు, తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్? (సీఈసీ)కి లేఖ రాశారు. తమిళనాడులో ఎన్నికల సన్నాహాలకు సంబంధించిన అన్ని సమావేశాలు, కార్యక్రమాలకు తమ పార్టీని ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. 'ఎన్నికల ప్రక్రియలో అత్యున్నత ప్రమాణాలు, పారదర్శకత నెలకొల్పేందుకు, తమిళనాడులో తదుపరి ఎన్నికలకు సంబంధించిన అన్ని సమావేశాలు, సంప్రదింపులు, సమన్వయ కార్యక్రమాలకు టీవీకే పార్టీకి ముందస్తుగా నోటీసు ఇచ్చి, ఆహ్వానించాలని అత్యంత వినయపూర్వకంగా కోరుతున్నాం. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ప్రక్రియ కోసం ఎలక్షన్ కమిషన్? చేసే ప్రయత్నాలకు మా పార్టీ పూర్తి సహకారం అందించడానికి సిద్ధంగా ఉంది""తమిళనాడులో రాబోయే ఎన్నికలకు సంబంధించి, రాజకీయ పార్టీలతో నిర్వహించే అన్ని సంప్రదింపులు, చర్చల్లో టీవీకేను భాగస్వామిని చేయాలి. ఇందు కోసం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం, రాష్ట్ర ఎన్నికల కమిషన్?, తమిళనాడు ప్రధాన ఎన్నికల అధికారికి తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం' అని విజయ్ ఆ లేఖలో పేర్కొన్నారు. ఇంతకు ముందు మహాబలిపురంలో నిర్వహించిన టీవీకే పార్టీ ప్రత్యేక జనరల్ కౌన్సిల్ మీటింగ్?లో విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే, టీవీకే మధ్యే ఉంటుందని తెలిపారు. ఆ పోరులో టీవీకే 100 శాతం విజయం సాధిస్తుందని విజయ్? ధీమా వ్యక్తం చేశారు. అలాగే 'కరూర్? తొక్కిసలాట'పై ఏక సభ్య కమిషన్‌ను నియమించడానికి ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆయన అన్నారు. తొక్కిసలాట జరిగిన తర్వాత తమ పార్టీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోందని, కానీ అవన్నీ తాత్కాలికమేనన్నారు. ప్రజల రూపంలో దేవుడు, ప్రకృతి తమతో ఉన్నాయని, ఇంకెవరూ తమని ఆపలేరని వ్యాఖ్యానించారు. ఈ తొక్కిసలాటలో 41 మంది మృతి చెందగా, మరో 60 మందికిపైగా గాయపడ్డారు. మద్రాసు హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ఘటనపై తొలుత సిట్ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీనితో రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు బాధిత కుటుంబాలు, ప్రత్యక్ష సాక్షులతోపాటు స్థానికుల నుంచి వాంగ్మూలాలను సేకరిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం సీబీఐ అధికారులు తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రధాన కార్యాలయానికి వెళ్లి, తొక్కిసలాట ఘటన జరిగిన సందర్భంలో పార్టీ ప్రచారానికి హాజరైన నేతలకు సంబంధించిన వివరాలు, కార్యక్రమానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది.

# చున్నీ తీయడంపై ట్రోల్స్




నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం ది గర్ల్‌ఫ్రెండ్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో నవంబర్ 7న విడుదలైన ఈ లవ్ ఎంటర్‌టైనర్ సూపర్ హిట్‌గా నిలిచి రెండు వారాల్లోనే రూ.20 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. రిలేషన్స్‌లో టాక్సిక్ బిహేవియర్ వల్ల అమ్మాయిలు ఎదుర్కొనే భావోద్వేగ, వ్యక్తిగత సమస్యలను నిజజీవితానికి దగ్గరగా చూపించినందుకు మహిళలు ఈ సినిమా కథను తమదిగా భావిస్తూ సోషల్ మీడియాలో విస్తృతంగా స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా చూసిన ఓ యువతి చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. రష్మిక సినిమా చూసిన ఆ అమ్మాయి డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్‌ను ప్రత్యక్షంగా కలసి అభినందిస్తూ, సినిమా ఇచ్చిన ధైర్యంతో తాను తన చున్నీ తొలగించి గర్వంగా తిరుగుతానని చూపించింది. ఈ సంఘటనను చూసి ప్రేక్షకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇక రాహుల్ అయితే ఆమెను మెచ్చుకుంటూ హగ్ కూడా ఇచ్చాడు. అయితే ఈ వీడియో బయటకు రాగానే దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం ప్రారంభమైంది. ఒక నెటిజన్ మాత్రం ఇది అన్నీ సినిమా ప్రమోషన్ కోసమే ముందస్తుగా ప్లాన్ చేసిన పీఆర్ స్టంట్ అంటూ, ఆ యువతికి డబ్బులు ఇచ్చి హగ్ సీన్ షూట్ చేయించారని ఆరోపిస్తూ ట్రోల్ చేశాడు. దీనిపై దర్శకుడు రాహుల్ రవీంద్రన్ గట్టిగా స్పందించారు. "ఆ అమ్మాయి మీద నెగెటివిటీ రాకూడదనే ఇప్పటివరకు ఏమీ మాట్లాడలేదు. కానీ ఇప్పుడు ఈ నిరాధార ఆరోపణలను ఖండించాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ థియేటర్‌కి వెళ్లే 20 నిమిషాల ముందు మేము ఎక్కడికి వెళ్లాలో కూడా నిర్ణయించలేదు. ఆ వీడియోను పబ్లిక్ చేయాలా వద్దా అనే ఆందోళన కూడా నాకు ఉంది. కొందరు ఆ అమ్మాయిని ట్రోల్ చేస్తారని భయపడ్డాను. ఇప్పుడు నిజంగానే ఆమె పట్ల నాకు ఆందోళనగా ఉంది. ఆమె ధైర్యంగా నిలబడాలని కోరుకుంటున్నాను. అలాగే మహిళలపై సమాజం చూపించే పక్షపాత ధోరణిపై రాహుల్ కొరడా ఝుళిపించారు. హీరోలు యాక్షన్ సీన్స్‌లో చొక్కా చించుకుంటే ఎవరూ ప్రశ్నించడం లేదు. కానీ ఒక అమ్మాయి యాదృచ్ఛికంగా చున్నీ తీసేసిందంటే మాత్రం సంస్కృతి ప్రమాదంలో పడిపోయింది అంటున్నారు. సంస్కృతిని కాపాడుకోవాల్సిందల్లా మహిళల భుజాలపైనే ఎందుకు మోపారు?, "ది గర్ల్‌ఫ్రెండ్ లాంటి సినిమాలు అవసరమా అని కొందరు అడిగితే%ా% ఈ చిత్రానికి వస్తున్న స్పందన, అమ్మాయిల నిజజీవిత అనుభవాలు స్వయంగా సమాధానం చెబుతున్నాయి" అని రాహుల్ స్పష్టం చేశారు.

## 'నా డిక్షనరీలో అలాంటి వాటికి చోటులేదు'
## అఖండ 2 తాండవం ఈవెంట్‌లో బాలయ్య కామెంట్స్




సింహా, లెజెండ్, అఖండ తర్వాత బాలయ్య, బోయపాటి శ్రీనుల కాంబినేషన్ లో వస్తోన్న మరో సినిమా అఖండ 2 : తాండవం. గతంలో సంచలన విజయం సాధించిన అఖండ సినిమాకు ఇది సీక్వెల్. జగపతి బాబు, ఆది పినిశెట్టి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా దీనిలోని అఖండ తాండవం పాటను విడుదల చేశారు మేకర్స్. ముంబయిలో జరిగిన ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో బాలకృష్ణ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నేను ఉదయమే 3 గంటలకు లేస్తాను.. పూజలు చేస్తాను.. మూడుసార్లు హిందుపూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచాను. అభిమానులతో నాకున్న అనుబంధం ఎవరూ విడదీయరానిది. నేను చేసిన 4 సినిమాలు వరసగా విజయం సాధించాయి.. అఖండ నుంచి స్టార్ట్ అయింది.. వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకూ మహారాజ్ అన్నీ విజయాలే.. ఇప్పుడు అఖండ తాండవం వస్తుంది.. సెకండ్ ఇన్నింగ్స్ షురూ అయిందని చెప్తున్నారు. ఈశ్వరుడి కృపతో ముందుకు వెళ్తున్నా.. నా డిక్షనరిలోనే సెకండ్ ఇన్నింగ్స్ అనేది లేదు.. సనాతన ధర్మం, హిందూ ధర్మం గొప్పతనం గురించి అఖండ 2లో చూస్తారు. నిజాయితీగా నడువు.. ధర్మంగా బతుకు.. అన్యాయం ముందు తలవంచకు.. ఇదే అఖండ 2. డైరెక్టర్ బోయపాటితో హ్యాట్రిక్ ఉంది.. మేం ఎక్కువగా మాట్లాడుకోం.. కేవలం 130 రోజుల్లో సినిమా పూర్తి చేసాం.. గౌతమీపుత్ర శాతకర్ణి సినిమాను 73 రోజుల్లోనే పూర్తి చేసాం.. నాకు వేగంగా సినిమాలు చేయడమే ఇష్టం. అన్‌స్టాపుబల్ ప్రోగ్రామ్‌కు చిన్న బ్రేక్ ఇచ్చా.. త్వరలోనే మళ్లీ స్టార్ట్ చేస్తా' అని బాలయ్య చెప్పుకొచ్చారు.దే ఈవెంట్ లో తమన్ మాట్లాడుతూ.. 'బాలయ్య గారి పాటలు అంటే ఛార్ట్ బస్టర్స్ కాదు హార్ట్ బస్టర్స్. సొసైటీలో, సినిమాల్లో ఆయన లెజెండ్. ఇది బ్యాలెన్స్ చేయడం కష్టం.. కానీ ఆయన చేస్తున్నాడు. ఆయనపై ఉన్న ప్రేమను మ్యూజిక్ రూపంలో ఇస్తున్నాను. ఈ సినిమా 250 కోట్లు వసూలు చేస్తుంది. అఖండ పార్ట్ 5 వరకు ఉంది స్క్రిప్ట్. గత 45 రోజులుగా నిద్ర లేకుండా పని చేస్తున్నాను నేను. బాలయ్య, బోయపాటి అంటే 500 రూపాయలు పెట్టి ఇంటర్వెల్ చూసి రావచ్చు. వాళ్లిద్దరికి కెమికల్ కాంబినేషన్, ఫిజికల్ స్టడీ లాంటిది. పాన్ ఇండియా, పాన్ వరల్డ్ కాదు.. అఖండ 2 ప్యాన్ యూనివర్స్ ఫిల్మ్.. ఎందుకంటే ఇది గాడ్స్ ఫిల్మ్' అని అన్నారు.డైరెక్టర్ బోయపాటి శీను మాట్లాడుతూ.. 'ముంబై కల్చరల్ రన్ వే ఆఫ్ సినిమా.. అందుకే దీన్ని సెలెక్ట్ చేసుకున్నాం. ఇక్కడ మొదలుపెడితే దేశమంతా ప్రమోషన్ పాకుతుందని మాకు తెలుసు. ఇది సినిమా కాదు భారతదేశ ఆత్మ. ఒక్కసారి సినిమా చూసాక మనం ఇంకా మాట్లాడుకుందాం' అని అన్నారు.నిర్మాత గోపీ మాట్లాడుతూ.. 'ప్యాన్ ఇండియన్ హిట్ కోసం చూస్తున్నపుడు ముంబైను మించిన ప్రమోషనల్ ప్లాట్ ఫామ్ లేదు.. అందుకే ఇక్కడ్నుంచి స్టార్ట్ చేసాం. సనాతన ధర్మం గురించి తీసింది ఈ సినిమా.. దేశం నలుమూలలా వెళ్లాలి.. నార్త్ మీడియా కూడా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు.

## బాల్య జ్ఞాపకాలతో ఎమోషనల్ ఎపిసోడ్




ఎబిగ్ బాస్ తెలుగు 9లో శుక్రవారం ప్రసారమైన ఎపిసోడ్ పూర్తిగా బాలల దినోత్సవ స్పెషల్‌గా సాగింది. ఈ సందర్భంగా బిగ్ బాస్ కంటెస్టెంట్ల చిన్నప్పటి ఫోటోలను చూపించి, వాటి వెనుక ఉన్న జ్ఞాపకాలను పంచుకోవాలని సూచించారు. ఈ ఎపిసోడ్‌లో ఇమ్మాన్యుయెల్, సుమన్ శెట్టి, కళ్యాణ్‌తో పాటు కెప్టెన్‌గా ఉన్న తనూజ కూడా ఎమోషనల్ అయ్యారు. తమ చిన్నప్పటి బాధలు, కుటుంబ పరిస్థితులు, ఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేసుకుంటూ పలువురు కన్నీళ్లు పెట్టుకున్నారు.తనూజ తన చిన్నప్పటి జీవితాన్ని గుర్తుచేసుకుంటూ హౌజ్‌ను కంటతడిపెట్టింది. తమ కుటుంబంలో ముగ్గురు ఆడపిల్లలు కావడంతో, వారిని పెంచడం కష్టమేనని బంధువులు తరచూ తల్లిదండ్రులపై ఒత్తిడి చేయడం జరిగేదని ఆమె తెలిపింది.దీన్ని మనసుకు తీసుకున్న తనూజ తండ్రి, చదువులకంటే పెళ్లి చేయడమే మంచిదని భావించారు . ఈ పరిస్థితుల్లో తమ అమ్మ ధైర్యంగా నిలిచి, తమ భవిష్యత్తు పాడుకాకుండా తగు చర్యలు తీసుకున్నట్టు తనూజ ఎమోషనల్ అవుతూ చెప్పింది. ఎవరికీ తెలియకుండా చిన్న చెల్లిని అమ్మమ్మ ఇంటికి పంపి, తనూజను, మరో చెల్లిని తీసుకుని హైదరాబాద్‌కు వచ్చి, అక్కడే పని చేస్తూ చదివించిందని భావోద్వేగంతో గుర్తుచేసుకుంది. ఆ తరువాత నాన్నతో సంబంధాలు మెరుగుపడి మళ్లీ ఇంటికి తీసుకువెళ్లిన విషయాన్ని కూడా పంచుకుంది. తనూజ మాట్లాడుతూ, "నేను ఈ స్థాయికి రావడానికి కారణం మా అమ్మే. ఆమె నా హీరో%ా% నా సావిత్రినే నా హీరో" అని చెప్పినప్పుడు హౌజ్‌లోని అందరూ మౌనంగా ఉంటూ కాస్త ఎమోషనల్ అయ్యారు. అయితే తనూజ కెప్టెన్ అయ్యాక, భరణి ఆమెను ఎత్తుకుని సెలబ్రేషన్ చేయడం చూసి దివ్య అలిగింది. "నేను కెప్టెన్ అయినప్పుడు నన్నెత్తుకున్నావా?" అంటూ ప్రశ్నించింది. దీనికి భరణి, "ఆమె క్లోజ్, నువ్వు అంత క్లోజ్ కావు" అని చెప్పడంతో దివ్య కొంచెం ఆగ్రహంతో అక్కడి నుండి వెళ్లిపోయింది. ఇక ఎపిసోడ్ ఫన్నీ యాక్షన్స్ హౌజ్‌లో నవ్వులు పూయించాయి. ఈ ఎపిసోడ్ మొత్తం భావోద్వేగాలు, ఫన్, డ్రామాతో మేళవించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. బిగ్ బాస్ తెలుగు 9 పదో వారం మరింత ఇంట్రెస్టింగ్‌గా మారుతుందని స్పష్టమవుతోంది.

# బెట్టింగ్ యాప్ కేసు




ప్రముఖ నటుడు దగ్గుబాటి రానా నేడు అక్రమ బెట్టింగ్ యాప్‌ల కేసు విచారణ నిమిత్తం సిట్ (%ూ× -% ప్రత్యేక దర్యాప్తు బృందం) ముందు హాజరుకానున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఈ బెట్టింగ్ యాప్‌ల వ్యవహారంలో పలువురు సినీ ప్రముఖులకు ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ కేసుకు సంబంధించి సమాచారం తెలుసుకునేందుకు సిట్ అధికారులు గతంలో రానాకు నోటీసులు జారీ చేశారు.సిట్ కార్యాలయంలో ఈరోజు రానాను అధికారులు ప్రశ్నించనున్నారు. ఈ బెట్టింగ్ యాప్‌ల ప్రచారం లో రానా పాత్ర ఏమైనా ఉందా, లేదా ఈ యాప్‌ల నిర్వాహకులతో ఆయనకు ఏమైనా ఆర్థిక లావాదేవీలు ఉన్నాయా అనే కోణంలో అధికారులు విచారణ జరపనున్నారు. రానా విచారణ అనంతరం ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇంతకుముందే ఈ కేసులో నటులు విజయ్ దేవరకొండతో పాటు ప్రకాశ్ రాజ్‌ని సిట్ విచారించింది.

## పోలీసులకే సవాల్ విసిరిన 'ఐబొమ్మ' నిర్వాహకుడు అరెస్ట్




ప్రముఖ ఆన్‌లైన్ సినిమా పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' కీలక నిర్వాహకుడిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సినీ పరిశ్రమకు భారీగా నష్టాన్ని కలిగించడమే కాకుండా.. పోలీసులకు బహిరంగంగా సవాలు విసిరిన రవి ఇమ్మాడి అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రవి విదేశాల నుంచి హైదరాబాద్‌లోని ఎయిర్‌పోర్టుకు చేరుకోగా పక్కా సమాచారంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్ట్ కోసం పోలీసులు గత ఆరు నెలలుగా నిందితుడి కోసం గాలిస్తున్నారు. ప్రస్తుతం అతడిని కూకట్‌పల్లి స్టేషన్‌కి పోలీసులు తరలించారు. ఐబొమ్మ వెబ్‌సైట్ వల్ల సినీ పరిశ్రమకు దాదాపు రూ.3,000 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని అంచనా. ఓటీటీల్లో విడుదలైన కొత్త సినిమాలను, అలాగే థియేటర్లలో విడుదలైన హెచ్‌డీ ప్రింట్లను సైతం ఈ వెబ్‌సైట్ అక్రమంగా పైరసీ చేసి ఉచితంగా అందిస్తూ వచ్చింది. దీంతో ఈ విషయంపై సినీ పెద్దలు పోలీసులకు దృష్టికి తీసుకువెళ్లగా.. ఇటీవలే మూవీరూల్జ్ నిర్వహాకులను అరెస్ట్ చేశారు. అయితే ఐబోమ్మని కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు ప్రకటన విడుదల చేయగా..పోలీసులను ప్రకటనను సవాలు చేస్తూ.. ఐబొమ్మ నిర్వాహకుడు రవి బహిరంగంగా బెదిరింపులకు దిగాడు. తన వెబ్‌సైట్‌పై దృష్టి పెడితే సినీ పరిశ్రమతో పాటు పోలీసు అధికారులు, హీరోల వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన సీక్రెట్‌లను బయట పెడతానని హెచ్చరించడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. ఈ బహి రంగ సవాలును పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దర్యాప్తును ముమ్మ రం చేశారు. తాజాగా అతడు హైదరాబాద్ వస్తున్నాడని సమాచారం అందుకున్న పోలీసులు అతడిని ఎయిర్‌పోర్ట్‌లో అదుపులోకి తీసుకున్నారు.

## ఏం అందం గురూ.. చీరలో అచ్చం మహాలక్ష్మినే!

అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్యారాజేష్ రెడ్ కలర్ చీరలో , ట్రెడిషనల్ లుక్‌లో అందంగా ముస్తాబై, తన అంద, చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాయి. ఈ బ్యూటీని చూసిన వారందరూ అచ్చం మహాలక్ష్మిలానే ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు.ందాల చిన్నది ఐశ్వర్యా రాజేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ట్రెడిషనల్ లుక్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ చీరలో తన అందాలతో అందరి మతి పొగుడుతుంది.అందాల చిన్నది ఐశ్వర్యా రాజేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ట్రెడిషనల్ లుక్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ చీరలో తన అందాలతో అందరి మతి పొగుడుతుంది.ఐశ్వర్యా రాజేష్ తమిళంలో సినిమాలు చేస్తూ మంచి ఫేమ్ తెచ్చుకుంది. తర్వాత కౌసల్య కృష్ణ మూర్తి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీలో తన నటనతో అందరినీ ఆకట్టుకున్న ఈ అమ్మడు, తర్వాత తెలుగులో చాలా సినిమాల్లో నటించి మెప్పించింది.ఐశ్వర్యా రాజేష్ తమిళంలో సినిమాలు చేస్తూ మంచి ఫేమ్ తెచ్చుకుంది.




తర్వాత కౌసల్య కృష్ణ మూర్తి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీలో తన నటనతో అందరినీ ఆకట్టుకున్న ఈ అమ్మడు, తర్వాత తెలుగులో చాలా సినిమాల్లో నటించి మెప్పించింది.వరల్డ్ ఫేమస్ లవ్, కబడ్డీ, ఇలా చాలా సినిమాల్లో నటించినప్పటికీ ఏ మూవీతో రాని గుర్తింపు ఈ అమ్మడుకు, సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో వచ్చింది. ఈ ముద్దుగుమ్మ అనిల్ రావుపూడి దర్శకత్వంలో వెంకటేష్ సరసన, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో భాగ్యం పాత్రలో సాధారణ గృహిణిలా నటించి తన నటనతో ప్రతి ఒక్కరి మనసులో ఒదిగిపోయింది.వరల్డ్ ఫేమస్ లవ్, కబడ్డీ, ఇలా చాలా సినిమాల్లో నటించినప్పటికీ ఏ మూవీతో రాని గుర్తింపు ఈ అమ్మడుకు, సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో వచ్చింది. ఈ ముద్దుగుమ్మ అనిల్ రావుపూడి దర్శకత్వంలో వెంకటేష్ సరసన, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో భాగ్యం పాత్రలో సాధారణ గృహిణిలా నటించి తన నటనతో ప్రతి ఒక్కరి మనసులో ఒదిగిపోయింది.ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. దీంతో ఈ చిన్నది ప్రస్తుతం వరసగా సినిమాలు చేస్తున్నట్లు టాక్, ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ అందాల తారా, తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. దీంతో ఈ చిన్నది ప్రస్తుతం వరసగా సినిమాలు చేస్తున్నట్లు టాక్, ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ అందాల తారా, తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.తాజాగా ఈ ముద్దుగుమ్మ చీరకట్టులో సింపుల్ లుక్‌లో తన అందాలతో రచ్చ చేసింది. ప్రస్తుం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో వీటిని చూసిన తన ఫ్యాన్స్ ఎరుపు రంగు చీరలో అచ్చం మహాలక్షిలా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.తాజాగా ఈ ముద్దుగుమ్మ చీరకట్టులో సింపుల్ లుక్‌లో తన అందాలతో రచ్చ చేసింది. ప్రస్తుం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో వీటిని చూసిన తన ఫ్యాన్స్ ఎరుపు రంగు చీరలో అచ్చం మహాలక్షిలా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు

# కారు చీకట్లో అందాల వెలుగులు



అందాల ముద్దుగుమ్మ ఆలియా భట్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా చీకటిలో చందమామలా కనిపించి తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ ట్రెండ్ అవుతున్నాయి.బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ ముద్దుగుమ్మ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్, లుక్స్‌తో ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ చీకటిలో తన అందాలతో వెలుగులు విరజిమ్ముతూ.. తన ఫ్యాన్స్‌కు అందాలవిందునిచ్చింది.బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ ముద్దుగుమ్మ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్, లుక్స్‌తో ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ చీకటిలో తన అందాలతో వెలుగులు విరజిమ్ముతూ.. తన ఫ్యాన్స్‌కు అందాలవిందునిచ్చింది.ఆలియా భట్ స్టార్ కిడ్‌గా బాలీవుడ్‌లోకి అడుగు పెట్టి, అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. వరసగా సినిమాలు చేస్తూ, తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.ఆలియా భట్ స్టార్ కిడ్‌గా బాలీవుడ్‌లోకి అడుగు పెట్టి, అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. వరసగా సినిమాలు చేస్తూ, తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.ఈ బ్యూటీ బాలీవుడ్‌లో చాలా సినిమాల్లో నటించి , మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత రాజమౌళి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ ,కాంబినేషన్‌లో వచ్చిన ఆర్ ఆర్ ఆర్ సినిమా ద్వారా తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది. ఈ మూవీలో ఈ అమ్మడు అచ్చం పల్లెటూరి అమ్మాయిలా రెడీ, తన నటన, అందంతో అందరిని కట్టిపడేసింది. అయినప్పటికీ ఈ బ్యూటీ తెలుగులో ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదు.ఈ బ్యూటీ బలీవుడ్‌లో చాలా సినిమాల్లో నటించి , మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత రాజమౌళి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ ,కాంబినేషన్‌లో వచ్చిన ఆర్ ఆర్ ఆర్ సినిమా ద్వారా తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది. ఈ మూవీలో ఈ అమ్మడు అచ్చం పల్లెటూరి అమ్మాయిలా రెడీ, తన నటన, అందంతో అందరిని కట్టిపడేసింది. అయినప్పటికీ ఈ బ్యూటీ తెలుగులో ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదు.దీంతో ఈ చిన్నది బాలీవుడ్‌లోనే వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా చీకటిలో తన అందాలతో అభిమానులను ఆగం చేస్తుంది.దీంతో ఈ చిన్నది బాలీవుడ్‌లోనే వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా చీకటిలో తన అందాలతో అభిమానులను ఆగం చేస్తుంది.చీకటిలో వెలుగునిచ్చేలా తన డ్రెస్‌తో , గ్లామర్‌తో అందరినీ కట్టిపడేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.చీకటిలో వెలుగునిచ్చేలా తన డ్రెస్‌తో , గ్లామర్‌తో అందరినీ కట్టిపడేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# అవతార్-3 వచ్చేస్తోంది.. రికార్డు స్థాయిలో రన్ టైమ్!



హాలీవుడ్ సంచలన దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టిస్తున్న దృశ్య కావ్యం 'అవతార్' సిరీస్‌కు సంబంధించి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ ఫ్రాంచైజీలో మూడో భాగంగా రానున్న 'అవతార్: ఫైర్ అండ్ ఆష్' సినిమా రన్‌టైమ్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం ఏకంగా 3 గంటల 15 నిమిషాల (195 నిమిషాలు) నిడివితో రానుండటం విశేషం. దీంతో 'అవతార్' సిరీస్‌లోనే ఇది అత్యంత అధిక నిడివి గల చిత్రంగా రికార్డు సృష్టించనుంది.


గతంలో వచ్చిన 'అవతార్' (2009) మొదటి భాగం 2 గంటల 58 నిమిషాలు ఉండగా, రెండో భాగం 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' 3 గంటల 12 నిమిషాల నిడివితో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు మూడో భాగం అంతకుమించిన నిడివితో రాబోతోంది. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 2025 డిసెంబర్ 19న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పండోరా గ్రహం నేపథ్యంలో సాగే ఈ కథలో ఈసారి ఓ కొత్త విలన్‌ను పరిచయం చేయబోతున్నారు. 'వరాంగ్' అనే ఈ పాత్రలో నటి ఊనా చాప్లిన్ కనిపించనుంది. పండోరా జీవధార అయిన ఐవా ను వ్యతిరేకించే తొలి నావి పాత్ర ఇదే కావడం కథలో కీలక మలుపు కానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు జేమ్స్ కామెరూన్ మాట్లాడుతూ.. "గత భాగాలతో పోలిస్తే ఇది మరింత ఉత్కంఠభరితంగా, భావోద్వేగభరితంగా, భారీ స్థాయిలో ఉంటుంది" అని తెలిపారు. సామ్ వర్తింగ్టన్, జోయ్ సల్దానా, సిగోర్నీ వీవర్, కేట్ విన్‌స్లెట్ వంటి పాత తారాగణంతో పాటు కొత్తగా ఊనా చాప్లిన్ కూడా ఈ చిత్రంలో భాగమయ్యారు.

# హైదరాబాదులో గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్

## 2027 వేసవిలో రిలీజ్

యావత్ భారత సినీ ప్రపంచం అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లోని ప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించిన అతిపెద్ద అప్‌డేట్ వచ్చేసింది. ఎన్నో ఏళ్లుగా ఊరిస్తున్న ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ఖరారు చేసింది. ఈ భారీ యాక్షన్ అడ్వెంచర్‌ను 2027 వేసవి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో శనివారం అట్టహాసంగా నిర్వహించిన 'గ్లోబ్‌ట్రాటర్' ఈవెంట్‌లో ఈ కీలక ప్రకటన చేశారు.

ఈ కార్యక్రమాన్ని శ్రీ దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ, యువ నిర్మాత ఎస్.ఎస్. కార్తికేయ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత కేఎల్ నారాయణ మాట్లాడుతూ 15 ఏళ్ల తన నిరీక్షణను పంచుకున్నారు. "పదిహేనేళ్ల క్రితం రాజమౌళిగారితో సినిమా చేద్దామని అడిగాను, ఆయన వెంటనే ఒప్పుకున్నారు. కానీ ఇంత సమయం పడుతుందని మేమిద్దరం ఊహించలేదు. ఈ మధ్యలో ఆయనకు 'ఈగ', 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి భారీ విజయాలు వచ్చాయి. దర్శకుడిగా ఎంతో



ఎత్తుకు ఎదిగినా, అప్పుడు ఎలా ఉన్నారో ఇప్పుడూ అలాగే ఉన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు ఆయనకు ధన్యవాదాలు. సూపర్‌స్టార్ కృష్ణగారి లాగే మహేశ్ బాబు కూడా నిర్మాతల హీరో. ఇన్నేళ్లు ఓపికగా ఎదురుచూశారు. ఈ సినిమాలో భాగమైనందుకు ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్, మహేశ్ బాబు గారికి కృతజ్ఞతలు" అని తెలిపారు. ఈ సినిమా సహ నిర్మాత, రాజమౌళి-రమా దంపతుల తనయుడు కార్తికేయ మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. "ఇంత పెద్ద ప్రాజెక్ట్ ఇంత త్వరగా వస్తుందని నేను ఊహించలేదు. ఇందులో పనిచేస్తున్న వారందరూ లెజెండ్స్. ఇది నాకు దక్కిన అదృష్టం. ఈ సినిమాతో భారతీయ సినిమాను ప్రపంచ స్థాయికి, ప్రపంచ ప్రేక్షకులను భారత సినిమా వైపు చూసేలా చేస్తున్నాం. ఈ ప్రాజెక్ట్ కోసం 15 ఏళ్లు వేచి చూసిన కేఎల్ నారాయణ గారికి నా ధన్యవాదాలు" అని కార్తికేయ అన్నారు. ఆయన మాటలకు తల్లి రమా రాజమౌళి కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్న వారిని కదిలించింది. ప్రముఖ రచయిత, రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ ఈ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశారు. ఆయన మాట్లాడుతూ, "ఈ సినిమాకు సంబంధించిన కొన్ని యాక్షన్ సన్నివేశాలను చూశాను. అందులో సీజీ లేదు, డబ్బింగ్ లేదు, రీ-రికార్డింగ్ కూడా లేదు. అయినా మహేశ్ నటనను చూసి మంత్రముగ్ధుడిని అయిపోయాను. అదొక మరచిపోలేని అనుభూతి. కొన్ని సినిమాలను మనుషులు తీస్తారు, కానీ కొన్ని సినిమాలు దైవ నిర్ణయం వల్ల రూపుదిద్దుకుంటాయి. రాజమౌళి గుండెపై హనుమంతుడు ఉన్నాడు. ఆయనే కర్తవ్యాన్ని బోధిస్తూ ఈ ప్రాజెక్టును మా ద్వారా నడిపిస్తున్నాడు" అంటూ సినిమా స్థాయిని, మహేశ్ నటనలోని తీవ్రతను కొనియాడారు. ఈ భారీ బడ్జెట్ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ ప్రకటనలతో సినిమాపై ఉన్న అంచనాలు రెట్టింపయ్యాయి.

# ఐబొమ్మ నిర్వాహకుడు అరెస్ట్..

టాలీవుడ్ నిర్మాతలకి కొన్నాళ్లుగా చుక్కలు చూపిస్తున్న వెబ్‌సైట్ ఐబొమ్మ. ముఖ్యంగా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని విచ్చలవిడిగా ఆన్‌లైన్‌లో తమ వెబ్‌సైట్‌లో పెట్టేస్తుంది ఐబొమ్మ. ఎన్నిసార్లు నిర్మాతలు దీనిపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకూ ఐబొమ్మ కీలక నిర్వాహకుల్ని మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారు. అయితే తాజాగా ఈ కేసులో బిగ్గెస్ట్ బ్రేక్ వచ్చింది. ఐబొమ్మ కీలక నిర్వాహకులు ఇమ్మడి రవిని తాజాగా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దమ్ముంటే పట్టుకోరా షెకావత్.. పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్".. అనే డైలాగ్ పుష్ప 2లో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అయితే ఇదే రేంజ్‌లో తెలంగాణ పోలీసులకి గతంలో ఐబొమ్మ వార్నింగ్ ఇచ్చింది. మమ్మల్ని పట్టుకోవాలని చూస్తే మా దగ్గరున్న ఎంతోమంది సమాచారాన్ని లీక్ చేస్తామంటూ పోలీసులకే ఓపెన్ వార్నింగ్ ఇచ్చారు ఐబొమ్మ నిర్వాహకులు. అయితే ఈ వార్నింగ్‌ని అంతే సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీసులు అప్పటి నుంచి ఐబొమ్మ నిర్వాహకుల్ని పట్టుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. ఐబొమ్మ నిర్వాహకుడు



ఇమ్మడి రవిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లిలో అతడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐబొమ్మ వెబ్‌సైట్‌ని నిర్వహిస్తున్న రవి.. నిన్న ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పక్కా స్కెచ్‌తో రవిని అరెస్ట్ చేశారు. ఐబొమ్మ వెబ్‌సైట్ ద్వారా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని రవి ఆన్‌లైన్‌లో పెడుతున్నాడు. రవి తన భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇక రవి అకౌంట్‌లో ఉన్న రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారట. తెలుగు సినీ నిర్మాతల ఫిర్యాదుతోనే ఈ అరెస్ట్ జరిగింది. దమ్ముంటే పట్టుకోవాలంటూ గతంలో పోలీసులకి కూడా రవి సవాల్ చేశాడు. ప్రస్తుతం సర్వర్లలో ఉన్న పైరసి కంటెంట్‌ని పోలీసులు చెక్ చేస్తున్నారు. గతంలో తమ వెబ్‌సైట్ ద్వారా పోలీసులకి ఐబొమ్మ నిర్వాహకులు వార్నింగ్ ఇచ్చారు. "సినీ ఇండస్ట్రీలో కొంతమంది మాపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ మేం ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు, సబ్‌స్క్రిప్షన్లు వసూలు చేయడం లేదు. మా సైట్లో అన్ని సినిమాలు ఉచితంగానే చూడొచ్చు. హీరోలకు వందల కోట్ల రూపాయలు రెమ్యునరేషన్లు ఇస్తున్నారు. విలాసవంతమైన ట్రిప్పులు నిర్వహించి వాటి భారాన్ని సామన్యులపై వేస్తారా. సినీ ఇండస్ట్రీ నష్టాలకు కారణం మేం కానే కాదు.. నిర్మాతలు, హీరోలే దీనికి కారణం. సినిమా బడ్జెట్లో ఎక్కువ శాతం హీరోల రెమ్యునరేషన్లకే వెళ్లిపోతుంది. విదేశాల్లో షూటింగుల పేరుతో బడ్జెట్‌ని విపరీతంగా పెంచేస్తున్నారు. అదే ఇండియాలో షూటింగ్ చేస్తే ఖర్చు తగ్గుతుంది. అనవసర ఖర్చు పెట్టేసి దాని రికవరీ కోసం ప్రేక్షకుల్ని ఇబ్బంది పెట్టడం ఎందుకు. చావుకి భయపడని వాడు దేనికీ భయపడడు. మేం ఎక్కడున్నా భారతీయుల కోసం మరీ ముఖ్యంగా తెలుగు వాళ్ల కోసం పనిచేస్తూనే ఉంటాం" అంటూ ఐబొమ్మ పోస్ట్ పెట్టింది.

# 'అఖండ 2'లో హిందూ సనాతన ధర్మం యొక్క శక్తి, పరాక్రమాన్ని చూస్తారు: బాలకృష్ణ



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కలయికలో వస్తున్న పాన్ ఇండియా చిత్రం 'అఖండ 2: తాండవం'. ఈ సినిమాలో హిందూ సనాతన ధర్మం యొక్క శక్తి, పరాక్రమాన్ని చూస్తారని కథానాయకుడు బాలకృష్ణ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను వెంట తీసుకెళ్లి ఈ సినిమాను చూపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ముంబైలో చిత్ర బృందం ఓ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా "రంగ రంగ శంభు లింగ ఈశ్వర" అంటూ సాగే భక్తి గీతాన్ని విడుదల చేశారు. ఎస్.ఎస్. తమన్ స్వరపరిచిన ఈ పాటకు కల్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించగా, శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ అద్భుతంగా ఆలపించారు.

ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ.. "నాది, బోయపాటిది విజయవంతమైన కలయిక. మేమిద్దరం కలిసి చేసిన గత మూడు చిత్రాలు విజయవంతమయ్యాయి. ఇది మాకు నాలుగో సినిమా" అని ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. "ఇది కేవలం సినిమా కాదు, భారతదేశ ఆత్మ. మన ధర్మం. అత్యంత శీతల వాతావరణంలో మేమంతా స్వెటర్లు వేసుకుని చిత్రీకరణలో పాల్గొంటే, బాలకృష్ణ గారు మాత్రం ఒక మామూలు పంచె కట్టుతో నటించారు. అది నటన పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనం. శివయ్యే మా వెనకుండి ఈ సినిమాను పూర్తి చేయించాడు" అని వివరించారు. రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్తా మేనన్ కథానాయికగా నటించగా, ఆది పినిశెట్టి, జగపతిబాబు కీలక పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో తమన్, ఆది పినిశెట్టి, కైలాశ్ ఖేర్, నిర్మాతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్



ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు. లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది.

# ట్రెండింగ్ లో నెంబర్ వన్ గా రామ్ చరణ్ 'చికిరి' సాంగ్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. ఈ సినిమా నుంచి ఇటీవల విడుదలైన 'చికిరి చికిరి' పాట యూట్యూబ్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన రోజు నుంచే సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటున్న ఈ పాట, తాజాగా 75 మిలియన్లకు పైగా వ్యూస్‌ను, 1.44 మిలియన్లకు పైగా లైక్స్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం యూట్యూబ్ మ్యూజిక్ ట్రెండింగ్‌లో ఈ పాట నంబర్ వన్ స్థానంలో కొనసాగుతుండటం విశేషం.

# అన్నీ తెలుస నుకుంటే పప్పులో కాలేసినట్లే!

అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు. ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు. తెలిసింది గోరంత అయినా కొండత తెలిసినట్లు అతిగా మాట్లాడుతుంటారు. తాజాగా అలాంటి వారిని ఉద్దేశించి బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. అన్నీ తెలుసని అనుకున్న రోజే తమకు అదే చివరి రోజు అవుతుందని అభిప్రాయపడింది. 'కొందరు తమని తప్పు అంటే ఎంత మాత్రం ఒప్పుకోరు. తామే రైట్ అని బుకాయిస్తారు? చేసిన పని తప్పు అని ఒప్పుకోవడానికి వాళ్లకి ఎంత మాత్రం మనసు రాదు. జీవితంలో ప్రతీ దశకు వర్తింపు: తప్పును స్వీకరించడంలో తప్పేముంది? నేనెప్పుడు తప్పుడు, వైఫల్యాల గురించి భయపడను. తప్పులు చేయడం ద్వారా కొత్త విషయాలు తెలుస్తాయి. చేసిన తప్పును మళ్లీ చేయకుండా జాగ్రత్త పడతాం. పిల్లలకు కూడా అంతే నడిచే వయసులో పిల్లలు చాలాసార్లు కింద పడతారు. అలా పడినప్పుడే మళ్లీ లేచి ఎంత బలంగా నడవగలం అన్నది వాళ్లకే అర్థమవుతుంది. కింద పడ్డామని భయపడి పైకి లేవడం మానేయరుగా. ఆ క్షణానికి భయపడినా తగిలిన గాయం మానిన తర్వాత మళ్లీ లేచి నడక మొదలు పెడతారు. అందుకే జీవితంలో ప్రతీ దశకు, ప్రతీ వృత్తికి ఇది వర్తిస్తుందని నేను నమ్ముతాను. వారికెందుకో మనసు రాదు: కొన్నిసార్లు తప్పులు కూడా మంచి చేస్తాయన్నారు.

